# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



బుధవారం 01, జనవరి 2025 16 పేజీలు




## మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

16వ పేజీలో...

# అంబరాన్నంటిన నూతన సంవత్సర.. సంబురాలు

2025

- పాత సంవత్సరానికి ఘన వీడ్కోలు
- కేకులు, స్వీట్లకు భలే గిరాకీ
- ఇంటి ముంగిట రంగవల్లులు దిద్దిన మహిళలు
- ఆనందోత్సవాలతో కొత్త సంవత్సర వేడుకలు

జీవిత పాఠాలు నేర్పిన ఓ ప్రియ సంవత్సరమా?.. పాతదానివై పోతున్నావా? ..ఓ ..అర్ధరాత్రి మాకు పరిచయం అయ్యావు... 365రోజులు ప్రేమను పంచావు. మళ్ళీ ఇప్పుడు అర్ధరాత్రి సెలవు చెప్పి ఇంకో కొత్త సంవత్సరపు మొదటి పేజిని అప్పగించి వెళ్ళి పోతున్నావు. అంటూ గత ఏడాది మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ డిసెంబర్31 కి సంబురాలతో ఉరకలెత్తె ఉత్సహంతో గుడ్‌బై చెప్పి కొత్త సంవత్సరానికి అదే తీరున స్వాగతం పలికారు. ముగింపు వేడుకల సందర్భంగా నగరంలోని స్వీట్స్ దుకాణాలు జనంతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరాన్ని సాదరంగా స్వాగతం పలికేందుకు మహిళలు తమ ఇంటి ముంగిట రంగవల్లులు అద్దేందుకు రకరకాల రంగులను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. సాయంత్రం వేళ నగరంలోని వీధుల్లో, దుకాణాలలో జనం సందడి కనిపించింది.

ప్రభాతవార్త, ఖమ్మం కల్చరల్

కొత్త సంవత్సరంతో కొత్త అనుభూతుల్ని ఆనందాన్ని పొందేందుకు మీఠాయిలు పంచుకోవాలని పెద్ద ఎత్తున స్వీట్స్ కొనుగోలు చేశారు. మిత్రులు, కుటుంబ సభ్యులు కేకులు కట్ చేసేందుకు సిద్ధం కాగా స్వీట్స్ బేకరి షాపులకు గిరాకీ పెరిగింది. పాత సంవత్సరం ముగింపు వేడుకల సందడితో జనం తలమునకలయ్యారు. కొత్త సంవత్సరం రాక కోసం ఎదురుచూస్తూ విందు, వినోదాల్లో పాలుపంచుకున్నారు. క్రైస్తవ సోదరులు నగరంలోని చర్చీలలో ప్రార్ధనలు నిర్వహించి కొత్త సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. బోకేలతో శుభాకాంక్షలు తెలుపుటకు జనం పూల దుకాణాల చుట్టు చేరారు. అదే తరహాలో మద్యం, మాంసం,చికెన్ షాపులకు గిరాకి పెరిగింది. నగరంలోని ప్రధాన హోటల్లు ధమ్ బిర్యాని విక్రయించేందుకు ప్రత్యేక స్టాల్‌లను ఏర్పాట్లు చేశారు. నగరంలోని వీధులన్నీ వీనుల విందుగా సందడి చేశాయి.స్వీట్ దుకాణలు కిక్కిరిసిపోయ్యాయి. సంబరాల వేడుకల్లో యువతరం జోరు కేరింతలు కొట్టింది. ఆనందోత్సవాలతో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికారు. పాత సంవత్సరం అర్ధరాత్రి విడిపోయి కొత్త సంవత్సరం అడుగిడి సమయంలో బాణసంచాలు పేల్చారు.

2 లో..



2వ పేజీలో...

## ఉత్సాహవంతులైన గిరిజన యువకులకు ఐటీసీ ద్వారా ఉద్యోగ శిక్షణ

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్



## దళారుల చెరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



8వ పేజీలో...



8వ పేజీలో...

## భారీగా మొక్కలు నాటాలి

- మాతాశిశు ఆస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్




# ప్రేమలో మనోవేదనతో విద్యార్థి ఆత్మహత్య



**సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఘటన**

**విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**విచారణ చేపట్టిన ఖమ్మం ఆర్టీవో,జోనల్ అధికారి..వైరా ఏసిపి, సీఐ, తాసిల్దార్.**

**విద్యార్థి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం**

**మధిర డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ముక్కుపచ్చలారని వయసులో ప్రేమ అనే భ్రమలో చిక్కుకొని మనోవేదనకు గురై ఓ విద్యార్థి తనువు చాలించిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని కృష్ణపురం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో వెలుగు చూసింది. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విచారణకు ఆదేశించారు. కాగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు వెల్లడించిన వివరాలతో పాటు, వైరా ఏసిపి రెహమాన్ మధిర సిఐ డీ మధు, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, తదితరులు క్షేత్రస్థాయిలో సంఘటన స్థలంలో నిర్వహించిన విచారణ నేపథ్యంలో వెలుగు చూసిన అంశాలు ఇలా ఉన్నాయి. మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ మండల కేంద్రానికి చెందిన ముడుగుల రాంబాబు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు. ఈయన కుమారుడు ముడుగులసాయి వర్ధన్(16) రెసిడెన్షియల్ కళాశాలలో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో చదువుతున్నాడు. క్రిస్టమస్ సెలవులకు ఇంటికి వెళ్లి తిరిగి సోమవారం మధ్యాహ్నం కళాశాలకు వచ్చిన మృతుడు తన స్నేహితులతో కలిసి రాత్రి వరకు ఎప్పటిలాగే అన్యోన్యంగా మెలిగాడు. ఈ క్రమంలోనే రాత్రి నలుగురు మిత్రులతో కలిసి గ్రౌండ్ అంతస్తు లో నిద్రించేందుకు ఉపక్రమించారు. మధ్యరాత్రి ఏ సమయంలోనో బాత్రూం కి వెళ్ళిన మృతుడు తను ముందస్తుగా ఆలోచనలో ఉంచుకున్న దిశ లో ఇంటి దగ్గర నుండి వెంట తెచ్చుకున్న చున్నీని ఫ్యానుకు కట్టి ఆత్మహత్యకు పూనుకున్నాడు. ఇతని ఆలోచన



మేరకు తన ఆవేదనను వ్యక్తం చేస్తూ సూసైడ్ నోట్ రాసుకొని తన జేబులో ఉంచుకోవడం గమనార్హం. తెల్లవారి లేచి చూసేసరికి మృతుడు కనిపించకపోవడంతో సహచర మిత్రులు వెతకడం చేయగా, మొదటి అంతస్తు లో ఖాళీగా ఉన్న గదిలో ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించడంతో అధ్యాపకులకు తెలిపారు. విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చిన అధ్యాపకులు ఇదే క్రమంలో ఉన్నతాధికారులకు కూడా సమాచారాన్ని చేరవేశారు. విషయాన్ని తెలుసుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కిందికి దించారు. ఖమ్మం ఆర్డీవో నరసింహారావు,మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, వైరా ఏసిపి రెహమాన్, మధిర సీఐ డీ.మధు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విద్యార్థి పార్థివ దేహాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి శవపంచనామ నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తెలిపారు. స్పందించిన ప్రభుత్వంవిచారణకు ఆదేశం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఖమ్మం ఆర్డీఓను మధిరకు పంపడం జరిగింది. ప్రిన్సిపల్ పై సస్పెన్షన్ వేటు: ఈ సంఘటన పై విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారన్న కోణంలో జోనల్ అధికారి స్వరూప రాణి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసును సస్పెండ్ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు.సంఘటన స్థలానికి "లింగాల" విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విషయాన్ని తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు హుటాహుటిన హాస్టల్ కు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని ఈ సంఘటనపై పూర్తి విచారణ నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలి:మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల పేరెంట్స్ కమిటీ రాష్ట్రజిల్లా బాధ్యులు డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కోట లోకేష్ జిల్లా అధ్యక్షుడు గొల్లమందల శ్రీను, చిట్టిబాబు ముత్యాలరాజు చప్పిడి అనూష కళాశాల అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వెంకట్రావు ఉమారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు విద్యార్థి మృతదేహానికి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ఆర్థికంగా సంక్షేమ పరంగా తోడ్పాటు అందించాలని వారు డిమాండ్ చేస్తూ ధర్నాకు దిగారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయాన్ని ఆర్డిఓ, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థి కుటుంబానికి రూ. 5 లక్షలు అందించేందుకు, కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ లో ఉపాధి కల్పించేందుకు అంగీకరించడంతో నిరసనను విరమించారు.



# ఉత్సాహవంతులైన గిరిజన యువకులకు ఐటీసీ ద్వారా ఉద్యోగ శిక్షణ

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతీ యువకులకు డీఎస్సీ ,ఎస్సై, పోలీస్ మరియు ఇతర గ్రూపులకు సంబంధించిన శిక్షణ ఐటీడీఏ ద్వారా ఇప్పించడానికి కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణం తాత గుడి సెంటర్లోని గ్రంథాలయమును ఆయన సందర్శించి గ్రంథాలయంలోని గదులను ఉన్న పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయంలో చదువుతున్న యువతీ యువకులను ఏ పరీక్షలు రాయడానికి ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో చదువుకోవడానికి సరైన పుస్తకాలు అందుబాటులో లేవని, దాతల సహాయంతో ఈ గ్రంథాలయం నడుస్తున్నదని, డీఎస్సీ, ఎస్సై, ఇతర గ్రూపులు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పుడు సరిపడా పుస్తకాలు లేక చాలామంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని అక్కడ ఉన్న యువకులు పీవో దృష్టికి తీసుకురాగా, గ్రంథాలయానికి విశాలంగా కూర్చొని చదువుకోవడానికి వంద మంది కూర్చొని చదువుకునే విధంగా ఖాళీగా ఉన్న ప్రదేశంలో హాలు నిర్మాణం చేపడతామని, అలాగే మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు కూడా నిర్మిస్తామని, చదువుకునే మీటింగ్ హాలులో విద్యుత్ సౌకర్యంతో టేబుల్స్ కుర్చీలు అన్ని సమకూరుస్తామని దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు. పనికిరాని చెత్త సామాన్లు ఏమైనా ఉంటే ఐటీడీఏలో ఖాళీగా ఉన్న రూములో సదురుకోవడానికి అవకాశం ఇస్తానని అన్నారు. యువతీ యువకులు మాత్రం తప్పనిసరిగా వివిధ గ్రూపులలో ప్రిపేర్ అయ్యి మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని, ఐ టి డి ఏ వైటిసి ద్వారా మార్చి నుండి తప్పనిసరిగా వివిధ రకాల శిక్షణలు ఇప్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అందరూ తప్పనిసరిగా వివిధ గ్రూపులలో శిక్షణ తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిఏ శ్రీనివాసరావు, లైబ్రరీ నిర్వాహకుడు జాన్, జేడీఎం హరికృష్ణ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు యూత్ పిల్లలు పాల్గొన్నారు.

# ముస్తఫా నగర్‌లో భారీ అగ్నిప్రమాదం

**దగ్ధమైన టెంట్ హౌస్**

**ఖమ్మం కార్పొరేషన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ ముస్తఫా నగర్ మెయిన్ రోడ్ నందు రాజరాజేశ్వరి టెంట్ హౌస్ లో 30 న అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగినది. విషయం తెలిసిన వెంటనే ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ, ఫైర్ డిఆర్ఎఫ్ టీములు ముమ్మరం చేసే సహాయ చర్యలను చేపట్టాలని ఆదేశించారు. అనంతరం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భారీ అగ్ని ప్రమాదం జరగడం వల నటెంట్ హౌస్ లో ఏ సామాను కూడా మిగలకుండా మొత్తం ధ్వంసం కాళీ అయిపోయినవి. భారీగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల ఇండ్లకు కూడా



దట్టంగా మంటలు అంటుకొని పొగ అలుముకొవాటం జరిగిందని తెలిపారు. జరిగిన సంఘటన ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర గారి దృష్టి తీసుకువెళ్లి ప్రభుత్వం తరపున బాధితులకు ఆర్థిక సహాయం అందేలా చూస్తామని 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మీ మనోహర్రావు బాధితునికి ధైర్యం చెప్పారు. సందర్శించిన వారిలో మేయర్ తో పాటు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో పదవి విరమణ సహజం



**పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**

**క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఉద్యోగ బాధ్యతలు విధి నిర్వహణలో పదవి విరమణ సహజమని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ అన్నారు ఖమ్మం ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎన్ఐగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన షేక్ గౌస్ ను పోలీస్ కమిషనర్ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీసుచసేవలను కొనియాడారు కుటుంబ సభ్యులతో వారి భావి జీవితం ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు

# గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు

## కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి...

కామేపల్లి,డిసెంబర్ 31 ప్రభాతవార్త:
కామేపల్లి మండల ప్రజలు మంగళవారం గతించిన ఏడాదికి ఘనంగా వీడ్కోలు పలికారు. కోటి ఆశలతో కొత్త ఏడాదిలోకి ప్రవేశించేందుకు రాత్రి అంతా జాగరం చేసి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. 2024లో జరిగిన సంఘటలన్నీ ఒకసారి నెమరువేసుకుని కొత్త సంవత్సరంలోకి ప్రవేశించేందుకు రోజంతా ఉత్కంఠభరితంగా ఎదురుచూసారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరికొకరు ఆత్మీయాను రాగాలతో పరస ్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు, కేక్‌లను కూడా పంపిణీ



పెరిగింది. కాగా సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ బి. సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. వాహన తనిఖీలు కూడా నిర్వహించారు. కాగా తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపిడివో జి. రవీందర్, ఎంపివో

గోపాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీ ం బ. ్ర ద ం, ద. ని య ా క ం ల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైఎస్ ఛైర్మెన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాలోత్ బావ్‌సింగ్, గుగులోత్ గబ్రు నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసిలు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి తదితరులు ప్రజలకు నూతన సంవత్సరంను పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపారు. కాగా టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో గతించిన సంత్సరానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోల్








చేసారు. తమ తమ గృహాలను శోభాయమానంగా అలంకరించుకుని ముంగిట్లో రంగులతో కూడిన రంగవల్లులను వేసారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సెల్‌ఫోన్ వాట్సాప్‌ల ద్వారా ఎక్కువగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆయా కార్యక్రమాల ప్రాధాన్యత కొంత

పి. ప్రభాకర్‌రెడ్డి, ఎవో బి. తారాదేవి, డాక్టర్ నెల్లూరి చందన, ఎపిఎం కట్టా సురేందర్‌బాబు, ఏపివో ఏ. శ్రీరాణి, ట్రాన్స్‌కో ఏఈ ఎన్. శ్రీనివాసులు, లైబ్రేరియన్ ఎస్. లలితకుమారి, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్‌లు డి. రమేష్, బి. విజయ్‌కుమార్, బి. సతీష్, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతిగృహం సంక్షేమాధికారి జె. వేణు, తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి

పలికారు. కొత్త సంవత్సరం 2025కు ఆనందోత్సవంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వై. రాజేశ్వరి, ఉపాధ్యాయులు మాలోత్ రాజానాయక్, సపావట్ కిషన్ నాయక్ పాల్గొన్నారు.

## చంద్రుగొండలో పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

చంద్రుగొండ ప్రభాతవార్త
పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు మండల ప్రజలు సిద్ధమయ్యారు. న్యూ ఇయర్ వేడుకలను మండల యువత భారీగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే నూతన సంవత్సరానికి పునస్కరించుకొని మండల పరిధిలో ఉన్న 14 గ్రామపంచాయతీల్లో ఉన్న ప్రజలు, యువత నూతన సంవత్సర ప్రత్యేక వేడుకలకు సిద్ధమయ్యారు. దీంతో ఎలాంటి





అమాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చంద్రుగొండ పోలీసులు మండల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనదారుడు ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. యువత ర్యాష్ డ్రైవింగ్ చేస్తు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, ఎవరైనా సేవించిన, విక్రయించిన, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని సూచించారు.



## నేరాలు-దారుణాలు

### ఉరేసుకుని వలసకూలీ మృతి

కూసుమంచి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :



కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో మిరపతోటలు ఏరేందుకు మహారాష్ట్ర నుంచి వలసకూలీలు వచ్చారు. వారిలో కుంహియసింధిలాల్ అనే వ్యక్తి మానసిక పరిస్థితి సరిగా లేని కారణంగా మంగళవారం ఉరేసుకుని మరణించిన ఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు..కుంహియసింధిలాల్, భార్య దనోతాబాయ్ కుటుంబ సమేతంగా వచ్చారు. వారు ముత్యాలగూడెం గ్రామంలోని మల్లెబోయిన కోటయ్య అనే రైతు మిరపతోట ఏరుతున్నారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో సింధిలాల్ తాము ఏర్పాటు చేసుకున్న గుడారం నుంచి ఎటో వెళ్లిపోయాడు. సుమూరు 5గంటల సమయంలో ముత్యాలగూడెం గ్రామూనికి చెందిన ఉడుగు కృష్ణయ్య ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జీ దగ్గర వేపచెట్టుకు మృతదేహం వేలాడుతుండగా చూసి గుడారాల వద్దకు వచ్చి సమాచారం అందించాడని, వెంటనే కూలీలంతా ఘటనా ప్రదేశానికి వెళ్లి చూడగా సింధిలాల్ మరణించి ఉన్నాడని, ఈ ఘటనపై సింధిలాల్ కుమారుడు తన తండ్రి గతంలో కూడా అనేక సార్లు ఆత్మహత్యకు చేసుకునేందుకు ప్రయత్నాలు చేశాడని, తాము పలుమార్లు ఆయనను కాపాడామని, తన తండ్రి మరణంపై తమకు ఎలాంటి అనుమానాలు లేవని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

### ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



కూసుమంచి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :
కూసుమంచి మండలకేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాకమిటీ సభ్యులు శీలం ఉమేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టీ ప్రవీణ్ సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని అన్నారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో 1970లో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని అన్నారు. నాటినుంచి ఎన్నో పోరాటాలు చేస్తూ, ఎందరో విద్యార్థి నాయకులను కోల్పోయిందని కొనియాడారు. మతోన్మాదాన్ని తిప్పికొడుతూ, శాస్త్రీయ విద్యావిధానం అమలుకు అనేక పోరాటాలు నిర్వహించామని ఈ సందర్భంగా వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వినోద్, మండల నాయకులు మనోజ్, విగ్నేష్, వీరన్న, నవీన్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి

టేకుమట్ల డిసెంబర్ 31 ప్రభాతవార్త :
భారతదేశ మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందినందుకుగాను ఐసిడిఎస్ టేకుమట్ల సెక్టార్ సూపర్వైజర్ సరోజ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ భారతదేశ మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ప్రభుత్వ హాయంలో దేశ ఆర్థిక లోటును తీర్చడం కోసం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎనలేని కృషి చేశారని, ఆయన అకాల మరణం భారతదేశానికి తీరని లోటు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ, స్వప్న, భాగ్యలక్ష్మి, వరమాల, రమ్య, నిర్మల, విజయ, అరుణ, తిరుమల తదితరులు పాల్గొన్నారు.






# భద్రాద్రికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ముక్కోటి ఏకాదశి పర్వదినానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముఖ్య కూడళ్ళలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాలలో టెంపరరీ టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని కాపా రామలక్ష్మీ, కరకట్ట పక్కన ఉన్న తాత్కాలికంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో నీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కొరత లేకుండా చూడాలని అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట



ప్రదేశాలలో వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించి జనాలు ఎక్కువ వచ్చే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన కల్చర్కు సంబంధించిన వస్తువులు ఆహార పదార్థాలు అమ్ముకునే విధంగా చూడాలని అన్నారు. అనంతరం ఉత్తర ద్వారా దర్శనం ప్రదేశాలను పరిశీలించి భక్తులు రాత్రిపూట బసజేసే ప్రదేశాలు మరియు అధ్యయనోత్సవాలు ప్రారంభం దగ్గర నుంచి నిర్వహించే కల్చరల్ ప్రోగ్రామ్స్ గురించి దేవస్థానం ఈవో రమాదేవిని అడిగి తెలుసుకున్న అనంతరం షెడ్యూలు కులాలకు సంబంధించిన అనాథ శరణాలయాన్ని పరిశీలించి అనాధ శరణాలయం ముందు ఖాళీగా ఉన్న స్థలం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డి ఈ హరీష్ కు ఆదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, దేవస్థానం ఈఈ రవీందర్రావు, డి ఈ వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, టిపి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయానికి జనరేటర్ అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి భద్రాచలం పట్టణానికి చెందిన భక్తులు జనరేటర్ను భద్రాచల దేవాలయ ఈవో ఎల్.రమాదేవికి అందించారు. 1కేవీ హోండా కంపెనీకు చెందిన సుమారు రూ.32వేలు విలువ చేసే జనరేటర్ను పర్ణశాల దేవాలయానికి అందజేశారు. భద్రాచలం పట్టణానికి చెందిన దాతలు రేపాక వెంకటరమణ, సాయిబాలనాగరత్న దంపతులు, జంగాల సత్యనారాయణ, పద్మనీలిమ దంపతులతో పాటు పలువురు దాతలు కలిసి జనరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావన్కుమార్, సాయి, వేదపండితులు, దాతలు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆదివాసీల సాంప్రదాయాలు,వంటకాలతో ఆకట్టుకోవాలి

**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు అందరికీ తెలిసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియంను పర్యాటకులు సందర్శించేలా చేసి మ్యూజియం అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ట్రైబల్ మ్యూజియం ముక్కోటి ఏకాదశి సందర్భంగా సందర్శకులు వీక్షించడానికి ప్రారంభిస్తున్నందున ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన ఆదివాసి గిరిజనుల వివిధ రకాల ఆహార పదార్థాలు వంటకాలు స్నాక్స్ ఇతరత్రా తినుబండారాలు తయారు చేసే గిరిజన యువతీ యువకులు, మహిళలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైబల్ కల్చర్కు సంబంధించిన మ్యూజియం అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నందున మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు మంచి పౌష్టికారమైన సుచి శుభ్రత కలిగిన ఆహార పదార్థాలు అందించాలని, కల్తీ అనేది లేకుండా చూడాలని, మీరు తయారు చేసి అమ్మకాలు జరుపుకోవడానికి స్టాల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ముడి సరుకులు మాత్రం మీరే కొనుగోలు చేసి శుభ్రమైన ఆహార పదార్థాలు తయారు చేసుకొని అమ్మకాలు జరుపుకోవాలని, స్టాల్స్ కు వచ్చే పర్యాటకుల పట్ల మర్యాద పూర్వకంగా పలకరించి సరసమైన ధరలకు మీ యొక్క తినుబండారాలు అమ్మకాలు జరుపుకోవాలని అన్నారు. మీరు తయారు చేసే తినుబండారాలను ఎప్పటికప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేస్తూ ఉంటారని వారు తనిఖీ చేసిన పదార్థాలను మాత్రమే అమ్మకాలు జరపాలని అన్నారు. మీరు తయారు చేసే వంటకాలు రాష్ట్ర స్థాయిలో కాక అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా టూరిస్టులకు మంచి రుచి గల ఆహార పదార్థాలు అందించడానికి అందరూ కలిసికట్టుగా ఉండి సమన్వయంతో స్టాల్స్ నడుపుకొని మ్యూజియం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడియం హరికృష్ణ, మణి కుమారి, దినేష్, గిరిజన మహిళలు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-ఐటిడిప పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ఏరియాలో పనిచేయుచున్న ఉద్యోగులకు, ఆదివాసి గిరిజన కుటుంబాలకు, గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం గిరిజనులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందించడంలో ఎక్కడా రాజీ పడకుండా అన్ని శాఖల అధికారులు, గిరిజన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు అహర్నిశలు పనిచేశారని అన్నారు. మంగళవారం తన చాంబర్ నుండి ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరానికి వీడుకోలు పలికి, 2025 సంవత్సరానికి అడుగుపెడుతున్న సందర్భంగా గత సంవత్సరం గిరిజనులకు అందించే అభివృద్ధి ఫలాలను బేరీజు వేసుకొని, లోటుపాట్లను సరిదిద్దుకొని 2025 వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా, కొత్త వరవడితో అన్ని శాఖలలోని యూనిట్ అధికారులను సమన్వయం చేసుకొని గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా విద్యా, వైద్యం ,వ్యవసాయం ,ఇంజనీరింగ్ ,కరెంటు, ఉద్యానవనం, ట్రై కార్, పీఎంఆర్సి, భవిత, జిసిసి, అన్ని శాఖల అభివృద్ధి ఫలాలు గిరిజనులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి యూనిట్ అధికారులు తమకు సంబంధించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ మరి ఒకసారి అన్ని శాఖల అధికారులకు, ఐటీడీఏ కార్యాలయం సిబ్బందికి, ఏజెన్సీ ఏరియాలోని ఆశ్రమ పాఠశాలలో, గురుకుల కళాశాల, పాఠశాలల్లో,వసతి గృహాలలో, పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వసతి గృహ సంక్షేమ అధికారులకు పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు అన్ని తెగల ఆదివాసి సంఘాల గిరిజన నాయకులకు, గిరిజన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు.**

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 31.*

మండల పరిధిలోని పౌరులు,యువత న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంత వాతావరణంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడపరాదని అదేవిధంగా ఇతరులకు ఇబ్బంది కలిగేలా ఎటువంటి వేడుకలు అర్ధరాత్రి తర్వాత జరుపుకోకూడదని హెచ్చరించారు. అదేవిధంగా డీజేలతో డాన్స్ ప్రోగ్రామ్లను ఏర్పాటు చేసి పౌరులకు ఇబ్బంది కలిగించేలా వ్యవహరించకూడదని సూచించారు. పోలీస్ వారి సూచనలు దాటి ఏ ఒక్కరూ ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎటువంటి అసంఘటిత చర్యలు జరగకుండా మండల ప్రజలు,యువత పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

## భద్రాద్రి రామయ్య మాపై కణికరం చూపయ్య...!

**-మోకాళ్ళతో మెట్లపై ప్రదక్షణ చేసి**

**వినూత్న నిరసన తెలిపిన సీఆర్టీలు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల ఉమ్మడి ఖమ్మం జిల్లా 273 మంది ఆధ్వరంలో ఐటీడీఏ భద్రాచలం ఎదురుగా నిరవధిక సమ్మె మంగళవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగాఉమ్మడి ఖమ్మం జిల్లా సమన్వయ అధ్యక్షుడు గుగులోత్ వీరన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి కుమార్ ఆధ్వర్యంలో రామాలయానికి ర్యాలీగా వెళ్లి రాములోరికి మోకాళ్ళపై ప్రదక్షణ చేస్తూ మాపై కణికరం చూపయ్యా అంటూ విన్నవించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, జరుపుల సురేష్, జిల్లా నాయకుడు, భాస్కర్, జిల్లా నాయకుడు భూక్య కోటయ్య , సురేష్, సక్రు,మహిళా అధ్యక్షులు , సరస్వతి ,రూపా, నిర్మల, కలమ జ్యోతి,ట్రెజరీ వేంకట్,పాంచాలి, రూప్లా,జిల్లా, రాష్ట్ర నాయకులు మహిళా నాయకులు నిర్మల,సునీత, వెంకటరమణ బుచ్చయ్య, నరసింహారావు,నాగేశ్వరావు,రమేష్, జోహార్, బాబు సింగ్,నరేష్ ,జ్యోతి, సుజాత, వెంకటరమణ , పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఎంపీడీవో జమలారెడ్డి**

*బూర్గంపహాడ్ ,డిసెంబర్ 31,ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల ప్రజలకు అధికారులకు ఎంపీడీవో జమలారెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో మండల ప్రజలు ఎంచుకున్న రంగాలలో అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో మండల ప్రజల ఆశలు ,ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ కార్యక్రమాలు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల లోని అర్హులైన అన్ని వర్గాలకు చేరే విధంగా మండల అధికారులతో నాయకుల సమన్వయంతో ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు .యువత నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పరచుకొని లక్ష్యం నెరవేరే ఎందుకు కృషి చేయాలని కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తుదారుల ఇబ్బందులు

**- దురుసుగా మాట్లాడే అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- సేవ్ కొత్తగూడెం.. సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*





తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికే ఐదు లక్షలు ఇస్తామని ప్రకటిస్తుంది తప్ప ఆచరణలో అనేక కొర్రీలు పెడుతుందని ఆయన విమర్శించారు. నిరుపేదలు సర్వేలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు సైతం కొంతమంది దురుసుగా మాట్లాడుతుండడం బాధాకరమని అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా తమ ఇంట్లో ఆస్తినిచ్చినట్లుగా దరఖాస్తుదారులతో మాట్లాడుతుండడం హాస్యాస్పదమని, వీటన్నిటికీ రానున్న కాలంలో ప్రజలు సరైన బుద్ధి చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేదల విషయంలో ప్రజా ప్రతినిధులు అయిన అధికారులైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని మాట తుళ్ళితే తప్పకుండా ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కు సమర్పించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో పోలీస్, రెవెన్యూ, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, యువతీయువకులు, విద్యార్థులు వారువారు ఎంచుకున్న రంగాల్లో ఎలాంటి ఒడిదుడుకులు, ఆటంకాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షించారు. గడిచిన ఏడాది చేదు, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలని ఆకాంక్షించారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

*జూలూరుపాడు, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి వారి సమ్మెను విరమింపజేయాలని ఏఐవైఎఫ్ జూలూరుపాడు మండల కార్యదర్శి చాంద్ పాషా ప్రభుత్వాన్ని ఒక ప్రకటన లో కోరారు. సీఎం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంచార్జిలచే తాత్కాలిక బోధన, కేజీబీవీల పర్యవేక్షణల వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని, కేజీబీవీలపై అవగాహన లేని వారిని ఇంచార్జిలుగా నియమిస్తే విద్యార్థులు అన్ని విధాలుగా నష్టపోతారని ఆయన అన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని వెంటనే స్పందించి విద్యార్థులు రోడ్లు ఎక్కకుండా చూసుకోవాలన్నారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారిని రెగ్యులరైజ్ చేయాలని, వారిని విద్యా శాఖలో విలీనం చేసి, అన్ని బెనిఫిట్స్ అందేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదేనని, ప్రజాపాలనలో నూతన ప్రభుత్వం పై తిరుగుబాటు జరగకుండా చూసుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు ఇబ్బందులు పడితే మాత్రం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో కలిసి పాల్గొని వారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*




జిల్లా ప్రజలకు ఎస్పీ రోహిత్‌రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందామని అన్నారు. అందరూ పోలీసుల సూచనలు, సలహాలు పాటిస్తూ తమకు సహకరించాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అర్ధరాత్రి వరకు పోలీసుల గస్తీ ఉంటుందని అన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వన్‌టౌన్ సీఐ కరుణాకర్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం వన్‌టౌన్ పరిధిలోని ప్రజలకు వన్‌టౌన్ సీఐ కరుణాకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన త్రీటౌన్ సీఐ శివప్రసాద్

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం త్రీ టౌన్ పరిధిలోని ప్రజలకు త్రీటౌన్ సీఐ శివప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. మీరు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని అన్నారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సంబురంగా పండుగను జరుపుకోవాలని అన్నారు.

## వల్లోజి నిరోజ్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*జూలూరుపాడు, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన వల్లోజి నిరోజ్ వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కొత్తగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స పొందుతున్న నీరోజ్‌ను మంగళవారం కాంగ్రెస్ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు, దరావత్ రాంబాబు, నరినేని పుల్లారావు, మాదుగుల నాగరాజు తదితరులు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిరోజ్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోశాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామిక పరంగా విద్యా పరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మన తపాల - మన సేవలు పోస్టల్ స్కీం

**- బుక్‌లెట్‌ను కలెక్టర్‌కు అందజేసిన ఉద్యోగులు**




*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవల గురించి ప్రజలకు విస్తృతంగా తెలియజేసేందుకు, తపాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని పాల్వంచ ఐపీవో వీరన్న చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి మన తపాల - మన సేవలు పోస్టల్ స్కీం'కి సంబంధించిన బుక్‌లెట్‌ను అందజేశారు. మన తపాల సేవలు గురించి సంబంధించిన ఆఫీస్‌లకు ఇన్ఫర్మేషన్ ఇచ్చి ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం మాచర్ల రమేష్, అలీం, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు కోనేరు చిన్ని నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సంతోషాల నడుమ, ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ కలిసి కట్టుగా వేడుకలు నిర్వహించుకుందామని అన్నారు. ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా షేరింగ్ డే వేడుకలు



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
స్థానిక పాల్వంచ పట్టణం లోని దమ్మపేట సెంటర్‌లోని త్రివేణి పాఠశాలలో షేరింగ్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వారివారి తరగతులను సుందరంగా ముస్తాబు చేసి విద్యార్థులు తీసుకు వచ్చిన స్నేహితుల కానుకలను వారిచేత తరగతులలో ఇప్పించారు. అందరిని సంతోషంగా వెన్నంటి వుండే బాల్య స్మృతులను ఎల్లప్పుడూ నెమరువేసు కోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సి. ర్. ఓ. కాట్రగడ్డ మురళి కృష్ణ, పాఠశాలలోని విద్యార్థులకు షేరింగ్ డే శుభాకాంక్షలు తెలియజేయగా ఈ కార్యక్రమంలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత. క్యాంపస్ ఇంచార్జ్ సురేష్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం పరిధిలోని మిట్టగూడెంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ధాన్యం విక్రయించిన ప్రతి రైతుకు ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు ప్రభుత్వ బోనస్ కూడా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. రైతుల సంక్షేమానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొత్వాల అన్నారు. రైతు శ్రేయస్సే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు. ఒకే దఫా రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందన్నారు. రైతులకు ధాన్యం క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని, త్వరలోనే రైతు భరోసా పథకం చేపట్టనున్నదని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇంచార్జి, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : కనకేష్ పటేల్

*పాల్వంచ, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
జిల్లా ప్రజలు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 నూతన సంవత్సరం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, వారు ఆనుకున్న లక్ష్యాలు సాధించాలని, ఎంచుకున్న గమ్యాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.



# ఇలాంటి సేవా దృక్పదం మరికొందరికి ఆదర్శంగా నిలుస్తుంది



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
నిరుపేదలు, నిర్భాగ్యులు, అవసరతలో ఉన్న వారికి సాయం చేయడంతో పాటు ఇలాంటి సేవా దృక్పదం మరికొంత మందికి ఆదర్శంగా నిలుస్తుందని పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత అన్నారు. పాల్వంచ మున్సిపల్ కార్మికులకు అల్పాహారం పంపిణీకార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన ఆకిరెడ్డి శ్రీనివాసరావు (రేగళ్ల శ్రీను) మాతృమూర్తి రాజమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా మంగళవారం 187 మందికి అల్పాహారం ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ సుజాత కార్మికులకు అల్పాహారం అందించారు. పాల్వంచ మండలం యానం బైలు గ్రామానికి చెందిన బుడగం నాగేశ్వరరావు అరటిపళ్ళు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమం ఎంతో పుణ్యమని ఇలాంటి సేవా దృక్పథం మరికొంతమందికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన ఆకిరెడ్డి శ్రీనివాసరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, కనగాల అనంతరములు, బుడగం నాగేశ్వరరావు, నల్లెల వాసు, పారిపత్తి వెంకటేశ్వర్లు, కోళ్ల మోహన్ రావు, బోశెట్టి సాంబయ్య, కతోజు నాగేంద్ర, తాజుద్దీన్, లక్ష్మీదేవిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్, గాడేపల్లి వీరభద్రం, యడ్లపల్లి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు

# నేషనల్ అంబేద్కర్ అవార్డుకు దండోరా శ్రీను ఎంపిక

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నేషనల్ అంబేద్కర్ అవార్డుకు దండోరా శ్రీను (ఫోర్ మెన్) ఎంపికయ్యారు. ఆయన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జనవరి 5న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డు ప్రథమం చేయుటకు పిలుపునిచ్చినందుకు దళిత వర్గాలు మరియు ట్రేడ్ యూనియన్ నాయకులు ఎంఆర్‌పీఎస్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య, దాసరి యాకయ్య, అలువాల సందీప్, సీఐటీయూ కేటీపీపీ ప్రధాన కార్యదర్శి మల్లయ్య, వావిలాల తిరుపతి, యుగుపతి, కాటం సంజీవయ్య, ప్రకాష్, గోడు గొర్ల నాగరాజు, శ్రీను, గొడ్ల మోహన్ రావు, భాష, కుసుల నాయక్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఇండియన్ నేషనల్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ




*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అక్టోబర్ మాసంలో జరిగిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ మూడవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు 125 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఈ పరీక్షలో 89 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రెండవ లెవల్ కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మిర్యాల రాణి పాఠశాల ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులకు ఆఫ్రిసిమేషన్ సర్టిఫికెట్లును అందజేశారు. మిర్యాల రాణి మాట్లాడుతూ... గత అక్టోబర్ నెలలో 125 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 89 మంది విద్యార్థినీ, విద్యార్థులు రెండవ లెవల్కు ఎంపిక య్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రైమరీ ఇంచార్జ్ మహ్మద్. షమ్స్ ఇరాయ్, పిపిటి ఇంచార్జి జల్లారపు, నదియ గారు మరియు ఉపాధ్యాము లు విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# జనవరి 3న దేవాలయంలో టెండర్ కం బహిరంగ వేలం

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో జనవరి 3వ తేదీ శుక్రవారం నాడు అమ్మవారికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని షాపు నంబర్ 4, రెండు ఏసీ ఫంక్షన్ హాళ్లు, మూడు సంవత్సరాల కాల పరిమితికి లీజు, లైసెన్సు హక్కు పొందేందుకు దేవస్థానం తరపున పోగు చేసిన చీరెల అమ్మకం, పాత కాంప్లెక్స్‌లోని షాపు నంబర్1, బొమ్మలు, బల్లలు, ఇతర వస్తువులు అమ్మకానికి సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిచబడుతుందని ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. పాతదారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

# ఉద్యమకారులకు న్యాయం చేయాలి



*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించి, మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలం, ఇంటి కట్టుబడికి రూ.5 లక్షలు, పెన్షన్ రూ. 25000 వెంటనే అమలు చేయాలనీ కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. అందులో భాగంగా పాల్వంచ ఉద్యమకారులకు ఇంటి స్థలానికి సర్వే నెంబర్ 444లో, సర్వే నంబర్ 1లో ఉద్యమకారుల ఇంటి స్థలాలకు కేటాయించాలని కొత్తగూడెం ఆర్డీవో సమక్షంలో పాల్వంచ తహసీల్దార్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ మాసూద్, టీయూఎఫ్ జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, సభ్యులు శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, కట్టా ఐలయ్య, శనగ రాంచంద్రావు, అంకుడోత్ సురేష్, ఎండీ ఆదిల్, వేల శ్రీను, మురళి తెలంగాణ ఉద్యమ కళాకారులు బాషా తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తాళ్లూరి హరిబాబు

*పాల్వంచ టౌన్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రజలకు స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు, అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్, యారో ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధి తాళ్లూరి హరిబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల నడుమ వేడుకలు నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా అందరూ పండుగ వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# మధిర హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి

నాలాల భూ కబ్జా పై విచారణ చేపట్టాలి

మున్సిపల్ కౌన్సిలర్ల డిమాండ్ కు సానుకూలంగా స్పందించిన కమిషనర్

రికార్డు ఆధారంగా సర్వే నిర్వహించి మ్యుటేషన్ రద్దు చేస్తామని హామీ



(మధిర ప్రభాతవార్త )

మధిర మున్సిపాలిటీ పరిధిలో గడిచిన కొన్నేళ్లుగా అపరిష్కృతంగా నిలిచిన హిందూ స్మశాన వాటిక భూమికి సంబంధించి పూర్తిస్థాయిలో సర్వే చేసి స్థలాన్ని కాపాడుతామని కమిషనర్ అరిగేల సంపత్ కుమార్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ పాలకమండలి సాధారణ సర్వసభ్య సమావేశం చైర్పర్సన్ మొండితోక లత జయకర్ అధ్యక్షతన జరిగింది. కౌన్సిల్ సభ్యులైన మునుగోటీ వెంకటేశ్వర్లు, మల్లాది వాసు తదితరులు ప్రధాన ఏజెండాగా ఇటీవల వార్త తోపాటు పలు సోషల్ మీడియా వేదికగా వెలుగు లోకి తీసుకువచ్చిన స్మశాన వాటిక కు చెందిన2800 గజాల స్థలం కబ్జా అంశంపై వివరణాత్మకమైన వివరణ ఇస్తూ స్మశానానికి సంబంధించిన సుమారు పదిన్నర ఎకరాల భూమి దాని పరిధిలో ఉన్న నాళాలు విస్తరణకు సంబంధించి రెవెన్యూ రికార్డుల ఆధారంగా గతంలో నిర్వహించిన జిల్లా సర్వే అధికారి నివేదిక ఆధారంగా గుర్తించిన హద్దుల మేరకు మున్సిపాలిటీ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఆక్రమణలను తొలగించడంతోపాటు అన్యాక్రాంతంగా అనుభవిస్తూ భవనాలను నిర్మాణం చేసుకున్న వాటిని తొలగించడం తో పాటు రికార్డులను తారుమారు చేసి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లుగా మీడియా వెలుగులోకి తెచ్చిన భూమి విషయమై సమగ్ర విచారణ చేపట్టి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరారు. దీనిపై కౌన్సిల్ సభ్యులు కూడా ముక్తకంఠంతో బలపరచడం తో కౌన్సిల్ తీర్మానం మేరకు హిందూ స్మశాన వాటిక స్థలాన్ని పరిరక్షించేందుకు చర్యలు చేపడతామని, అక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగినట్లుగా పేర్కొంటున్న స్థలం విషయమై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి మ్యుటేషన్ ను రద్దు చేస్తామని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ స్థలం రిజిస్ట్రేషన్ కు సంబంధించి జరిగిన వ్యవహారంలో తిలా పాపం తల పిడికెడు అన్న చందంగా అధికారులు ఆమ్యామ్యాలకు తలొగ్గి కార్యాన్ని పూర్తి చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి గమనార్హం. కాగా కౌన్సిలర్ మల్లాది వాసు పేర్కొన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నాలాల ఆక్రమణ ను తొలగించే ప్రక్రియను హైడ్రా తో చేపడుతున్న క్రమంలోనే అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , సీఎం రేవంత్ రెడ్డిని ఉదహరిస్తూ కోరడం జరిగింది. నిజానికి హైడ్రా విధివిధానాలు మధిర నియోజకవర్గ కేంద్రంలో అమలు చేస్తే చెరువులు నాళాల పరిధిలో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ ల పరిధిలో ఉన్న కాలనీలు బహుళ అంతస్తుల భవనాలు, పలు కళాశాలల భవనాలు నేలమట్టం అయ్యే పరిస్థితి ఉండడంతో కౌన్సిలర్ మల్లాది వాసు వ్యక్తం చేసిన అంశం ఆసక్తికరంగా చర్చనీయాంశంగా మారింది.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో శ్రీ గ్లోబల్ ప్రభంజనం....



చింతకాని డిసెంబర్ 30 ప్రభాత వార్త..

.మండలంలోని నామవరం హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం తరపున నిర్వహించిన మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో శ్రీ గ్లోబల్ విద్యార్థినీ విద్యార్థులు అత్యున్నతమైన ప్రదర్శనను కనపరచడం జరిగింది... మండల స్థాయిలో మొదటి బహుమతిని యండి సోహేల్ 52/60 , మూడవ స్థానాన్ని చిర్ర వైష్ణవి 49/60 సాధించడం జరిగింది.. వీరిద్దరిని మండల విద్య అధికారి వీరవనేని శ్రీనివాసరావు , చింతకాని మండల సోషల్ టీచర్స్ ఫోరం సభ్యులు అభినందించారు. అదేవిధంగా శ్రీ గ్లోబల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి , వాహిని ,పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు ,వైస్ ప్రిన్సిపాల్ సి.హెచ్ తిరుపతి రావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు

## డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ..



చింతకాని డిసెంబర్ 30 ప్రభాతవార్త .

..చింతకాని టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నామవరం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ వీరవనేని శ్రీనివాసరావు చేతులమీదుగా నూతన సంవత్సర డైరీ , క్యాలెండర్లు ను ఆవిష్కరించారు .... ఈ కార్యక్రమంలో ..చింతకాని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిదిలీజు రమణ, తోటకూరి శ్రీనివాసరావు, కోశాధికారి యు.నాగేశ్వరరావు లచ్చ గూడెంప్రధానోపాధ్యాయులు హుస్సేన్ ... ..నేరడ ప్రధానోపా ధ్యాయులు రాయల శ్రీనివాసరావు కోదుమూరు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు చిన్నమండవ ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు పాతర్లపాడు ఇస్లాపూర్లి ప్రధానోపాధ్యాయులు రాజయ్య , ..జగదీష్ పుల్లారావు , ఉపేందర్ మరియు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## యుటిఎఫ్ 2025 డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

బోనకల్, ప్రభాతవార్త,,

టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర డైరీ,వాల్ క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లను మంగళవారం ఎం మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య ఆవిష్కరించారు. డైరీ, క్యాలెండర్లు, స్టిక్కర్ క్యాలెండర్లు ఆకర్షణీయంగా ఉన్నాయని, ఉద్యోగ ఉపాధ్యాయులకు క్యాలెండర్లు, డైరీలు దిక్సూచిగా ఉపయోగపడతాయని అన్నారు. విద్యారంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులు మంచి ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలని కోరారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డి ఈ ఓ



బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ సందర్శించారు. సందర్శించిన అనంతరం పదో తరగతి విద్యార్థులకు లెక్కలను బోధించారు. విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. మంచిగా చదువుకొని పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో స్టోర్ రూమ్ లో, వంటశాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరిచి మంచి వాతావరణం ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల నడుస్తున్న విధానంలో సంతృప్తిని వ్యక్తపరిచారు. సమ్మెలో లేని సి ఆర్ టి లను, డిప్యూటేషన్ లో వచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు. ఎల్లప్పుడూ కేజీబీవీ పాఠశాలను పరిశీలిస్తున్న మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## మాంజా దారంతో యువకుడికి గాయాలు

భూపాలపల్లి క్రైమ్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ద్విచక్ర వాహనంపై సముద్రాల అజయ్ అనే యువకుడు పని నిమిత్తం కూరగాయల మార్కెట్ సమీపంలో వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు గాలిపటం ఎగరవేస్తున్న క్రమంలో ఆ గాలిపడానికి మాంజాదారం ఉండడంతో బైక్ పై వెళుతున్న వ్యక్తికి మెడకు గాలిపటం మాంజా చుట్టుకుని మంగళవారం ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ ఆదర్శలో నూతన సంవత్సర వేడుకలు

చింతకాని డిసెంబర్ 31 ప్రభాత వార్త....



మండలం లో నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. 2024 కు వీడ్కోలు చెబుతూ... 2025 కు స్వాగతం చెబుతూ విద్యార్థులు, ఉపాధ్యాయినీలు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు బొళ్ళ రేణుక, రెడ్డిమళ్ళ వినీల, కోసూరి శైలజ, చెరుకుమల్ల కిరణ్, బంధం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను మార్చండి

మధిర డిసెంబర్ 31 ప్రభాతవార్త



మధిర మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల జూనియర్ కళాశాలను ఇక్కడి నుండి మార్చు చేయాలని పేరెంట్స్ కమిటీ కోరింది. మంగళవారం రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సందర్భంగా విచారణకు వచ్చిన జోనల్ అధికారి స్వరూప రాణికి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భవనంలో మౌలిక వసతుల లేమితో విద్యార్థులకు అసౌకర్యంగా ఉన్నదని, ముదిగొండ మండలానికి చెందిన ఈ వసతి గృహాన్ని మధిరలో ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. తక్షణమే ఖమ్మం పట్టణ సమీపంలో అనువైన భవనంలోకి ఈ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను మార్చాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉమారావు, కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చప్పిడి వెంకట్రావు, రాము తదితరులు ఉన్నారు

# దళారుల చెరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**పిఏసిఎస్,డిఆర్డిఏ, ఐకెపిల సహకార సేవలు రైతులకా ? దళారులకా ?....**

**పురుగు మందుల వ్యాపారాలకు, దళారులకు కొమ్ముకాస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలపై చర్యలేవి...?**

**మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల అక్రమాలపై అధికారులు విచారణ చేపట్టాలి**



*ప్రభాత వార్త పినపాక, డిసెంబర్ 29.*
మండల వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి పేరుతో కొంతమంది పెట్టుబడిదారులు, దళారులు సన్నకారు, చిన్నకారు రైతుల పాలిట గుదిబండలా తయారయ్యారనే ఆరోపణలు నిత్యం వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వాలు మారినా,పార్టీలు మారినా కొందరు ఎరువుల,పురుగు మందుల యజమానులు పెట్టుబడిదారి వ్యవస్థను అడ్డం పెట్టుకొని రైతులను ఆర్థికంగా నిలువ దోపిడీ చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం,వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడం కోసం ఎన్నో పథకాలను, ప్రణాళికలను తీసుకొచ్చి అమలు చేస్తు రైతులు పండించిన ప్రతి పంటకు కనీస మద్దతు ధరలను ప్రకటించినప్పటికి క్షేత్రస్థాయిలో మద్దతు ధర ప్రకటన కాగితాలకే తప్ప పంటను పండించిన రైతులకు పూర్తిస్థాయి మద్దతు ధర దక్కటం లేదనేది వాస్తవం,ఇలాంటి వాస్తవాన్ని జిల్లా అధికార యంత్రాంగం గుర్తించట్లేదా అని పలువురు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి,పత్తి సాగు చేస్తున్న ఏజెన్సీ ప్రాంతంలో ఏ రైతును కదిలించిన మద్దతు ధర దక్కటం లేదనే ఆరోపణలు గట్టిగానే వినబడుతున్నాయి. పిఏసిఎస్,ఐకెపి, డిఆర్డిఏ స్థానిక సొసైటీ ఇన్చార్జుల సహకారంతో కొందరు వ్యాపారులు దళారులు పెట్టుబడిదారులు రైతుల నుంచి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తామే సొంతంగా ధాన్యాన్ని పండించినట్లుగా పత్రాలు సృష్టించి పంటను విక్రయించి లబ్ధి పొందుతున్నారని తెలుస్తోంది.కొందరు ధాన్యం కొనుగోలు సెంటర్ల ఇన్చార్జులు తమ స్వలాభం కోసం రైతు శ్రేయస్సు ని మరిచి,స్థానికంగా ఉన్న కొంతమంది ఎరువులు, పురుగు మందుల వ్యాపారస్తులతో కుమ్మక్కై ఇ బయ్యారం,జానంపేట పరిసర ప్రాంతాల్లో బహిరంగంగానే తమ దుకాణాల ముందే ధాన్యం లారీలకు లోడింగ్ చేస్తున్న దృశ్యం మండల వ్యాప్తంగా నిత్యం కనబడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తుల గోడౌన్ లలో ఇప్పటికీ ధాన్యం పట్టుబడి చేసేన నిలవలు ఉన్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటికీ రైతులకు ఖాళీ సంచులు లేక తుఫాను,అకాల వర్షాల భారీ నుంచి తాము ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కాపాడుకోలేక కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.రైతుల దగ్గర నుంచి తక్కువ ధరకు ధాన్యంను కొనుగోలు చేసిన స్థానిక పెట్టుబడిదారులు, దళారులు వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద కొనుగోలు సెంటర్లలో అమ్మకాలు జరిపి రైతుల కష్టానికి దక్కవలసిన ప్రభుత్వ మద్దతు ధర ప్రతిఫలం సైతం తామే లబ్ది పొంది,సన్నా చిన్న కారు రైతులకు అతి తక్కువ ధరకు లెక్క కట్టి వారిని ఆర్థికంగా దోచుకుంటున్నారని కొందరు గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయలు సన్న వడ్లకు బోనస్ ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. అయితే ఇదే అదునుగా చేసుకున్న వ్యాపారస్తులు దళారులు 500 రూపాయల బోనస్ డబ్బును సైతం తెలివిగా తమ గల్లా పెట్టేలో వేసుకుంటున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఇ బయ్యారం,జానంపేట, సీతంపేట,గోపాలరావు పేట ధాన్యం కొనుగోలులో స్థానిక వ్యాపారులు సిండికేట్ గా మారి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు అక్రమ మార్గంలో అమ్ముకొని లక్షల రూపాయలు లాభాలను గడించారు. పిఏసిఎస్, జిసిసి,డిఆర్డిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొందరు బడా వ్యాపారస్తులు కోట్ల రూపాయలు ధాన్యం అమ్మకాలకు సంబంధించిన లావాదేవీల పూర్తి సమాచారం ప్రభాతవార్త సేకరించింది. కౌలు రైతుల పేరుతో ఏజెన్సీ చట్టాల విరుద్ధంగా వ్యాపారాలు చేస్తూ మండలంలో మేము చెప్పిందే శాసనమనే విధంగా వీరు ప్రవర్తిస్తున్న తీరుపై ప్రభుత్వం,ఉన్నత అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు,బాధిత రైతులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆరోపణలు వినబడుతున్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రంలో గడచిన ఐదు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని స్థానికంగా పెద్ద దుమారమే లేస్తుంది. ఇ బయ్యారం, సీతంపేట,జానంపేట కి చెందిన కొంతమంది పురుగుమందుల వ్యాపారస్తులు స్థానిక రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలలో విక్రయిస్తున్న విషయాలపై నిఘా సంస్థలు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయాలకు సంబంధించి సేకరించిన కొంత సమాచారం ప్రకారం పెద్ద ఎత్తున స్థానిక రైతులకు అన్యాయం జరిగిందని తెలుస్తోంది.ఎరువులు, పురుగుమందుల విక్రయాలు చేస్తూ కొద్ది సంవత్సరాలుగా ధాన్యం విక్రయాలు జరిపిన బడా బాబులపై సంబంధిత ఉన్నత అధికారులు ఇప్పటికైనా దృష్టి పెట్టి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

# వాల్ క్యాలెండర్ల ఉచిత పంపిణీ అభినందనీయం

**- ఐలూ కృషిని ప్రశంసించిన జిల్లా జడ్జి**




*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
ప్రతి ఏడాది ప్రచురిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన ఆరు పేజీల 2025 సంవత్సరపు క్యాలెండర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ పని ప్రణాళికను సిద్ధం చేసుకోవడంలో ఏ.ఐ.ఎల్.యు. క్యాలెండర్ ఉపయోగపడుతుందని, వాల్ క్యాలెండర్ల ముద్రించి, న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటం అభినందనీయమని ఏ.ఐ.ఎల్.యు. కృషిని ప్రశంసించారు. ఈ వాల్ క్యాలెండర్ లో కోర్టు పనిదినాల వివరాలతో పాటు, తెలుగు తిథులు, ఇతర పండగల వివరాలతో, కుటుంబం మొత్తానికి పనికి వచ్చే విధంగా ఉన్నదన్నారు. తొలుత ఏ.ఐ.ఎల్.యు. కోర్టు కమిటీ అధ్యక్షులు కె. పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఏ.ఐ.ఎల్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, న్యాయమూర్తులు బి. రామారావు, ఏ.సుచరిత, బార్ అధ్యక్షుడు ఎల్.సత్యనారాయణ, ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, ఏ.ఐ.ఎల్.యు. జిల్లా బాధ్యులు జె.శివరాం ప్రసాద్, పి. కిషన్ రావు, రావిలాల రామారావు, జి.కె. అన్నపూర్ణ, జి. సునంద, అరికాల రవి కుమార్, ఉప్పు అరుణ్, తెల్లబోయిన రమేష్, పిట్టల రామారావు, శ్రీరాముల రవి, బార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోట మల్లేశ్వర్ రావు, ఎస్.ప్రవీణ్ కుమార్, దూదిపాల రవి కుమార్, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.వి.డి. లక్ష్మీ, లావణ్య, విశ్వ శాంతి సీనియర్ న్యాయవాదులు ఉదయ భాస్కర్ రావు, వై. బాబురావు, వి.వి.సుధాకర్ రావు, వి. నాగిరెడ్డి, ఆర్. విజయ్ కుమార్, పి.గణేష్ బాబు, ఏ. రాం ప్రసాద్, జి. రామచంద్రా రెడ్డి, జె. పద్మనాభ రావు, వెల్లంకి వెంకటేశ్వర్ రావు, భాగం మాధవ రావు, డి. రమేష్, ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, ఎల్.వి. దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- వైద్యుల కొరతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా**

**- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- రామవరం మాతాశిశు ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే**

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



పట్టణంలోని రామవరం ఏరియా మాత శిశు ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ల్యాబ్ మూసివేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... సిబ్బంది కొరత ఉన్నప్పటికీ విధుల్లో ప్రస్తుతం వున్నా సిబ్బంది అందుబాటులో లేకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తుండటం సరిది కాదన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. సరైన సేవలు అందకపోవడం వల్లే గత ఏడాది 400 కాన్పులకు గాను 150కి పడిపోయిందని, ఈ నిర్లక్ష్యం పేదలకు అన్యాయం చేయడమేనని అన్నారు. 16 మంది వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం ఇద్దరు వైదులు మాత్రమే ఉండటంపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేడియాలజీ, ల్యాబ్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, దీన్ని సరిచేయాల్సిన బాధ్యత జిల్లా వైద్యశాఖ అధికారులపై ఉందన్నారు. ఆస్పత్రి సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రికి నివేదిస్తామని తెలిపారు. కూనంనేని వెంట నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, లగడపాటి రమేష్, ఖయూమ్, తూముల శ్రీను తదితరులు వున్నారు.

# భారీగా మొక్కలు నాటాలి

**- మాతాశిశు ఆస్పత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్**



*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*
మంగళవారం కొత్త గూడెం మున్సిపాలిటీ పరిధిలో ని రామవరం లో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం బయట మొక్కల ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రం బయట ఉన్నటువంటి 1.5 ఎకరాల ఖాళీ భూములు మొక్కలు నాటాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశంలో భారీగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని మూడు భాగాలుగా విభజించి ఔషధ మొక్కలు, సుందరీకరణ మొక్కలు మరియు భారీ వృక్షాలను నాటాలని అధికారులకు సూచించారు. మాతా శిశు కేంద్రానికి వచ్చే రోగులు మరియు ప్రజలకు నీడనిచ్చేలా మరియు ఆరోగ్య కేంద్రం అందంగా ఉండేలా సుందరీకరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షం నీరు నిలవకుండా, నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ డి ఈ రవి కుమార్ మరియు 8,9 వార్డు కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఎన్సిఎస్సి పోటీలకు ఎంపికైన త్రివేణి విద్యార్థులు

## అభినందించిన వీరేంద్ర చౌదరి

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాత వార్త:
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి డార్విన్ బాలాజీ గైడ్ టీచర్ ఇ వి సుబ్బారావు ఆధ్వర్యంలో హైదరాబాదు బేగంపేట లో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్సిఎస్సీ పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతిని పొందాడు. ఈ జనవరి 3వ తేదీ నుండి 6 వరకు భోపాల్ లో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించాడు. బాలాజీ చేసిన ప్రాజెక్టు సొల్యూషన్స్ టు ద కన్వర్జేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రొం ద గ్రానైట్ ఎగ్జాస్టర్స్. పై చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర



చౌదరి త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... త్రివేణి విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో బాల్యం నుంచే మంచి వ్యక్తులను కలిగి ఉన్నారని ఆ కారణం చేతనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికైందని త్రివేణి విద్యార్థులకు విజయం ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థి డార్విన్ బాలాజీని గైడ్ టీచర్ సుబ్బారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన శుభాకాంక్షలు : మేయర్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్31 ప్రభాత వార్త



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఖమ్మం నగర ప్రజలందరికీ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ప్రత్యేకంగా శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం 2025 లో మన జీవితంలో వెలుగులు నింపే ప్రత్యేకమైన సంవత్సరంగా మారాలని కోరుకుంటూ.. ఖమ్మం జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు.. తెలియజేశారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసిన గుండాల కృష్ణ

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:



ప్రతి సంవత్సరం మన జీవితంలో నూతన అనుభవాలను, ఆనందాలను తీసుకు వస్తుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత సంవత్సర అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని నూతన సంవత్సరాన్ని ప్రణాళికా బద్ధంగా దిద్దుకోవాలని వారు సూచించారు. 2024 తమకు న్యాక్ ఏప్లస్తో పాటు అటానమస్ హోదాను తెచ్చిపెట్టిందని వారు గుర్తు చేశారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలలో కృష్ణ కేక్ కట్ చేస్తూ కోలాహలంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను అధ్యాపకులకు, విద్యార్థులకు మరియు వారి తల్లి దండ్రులకు తెలియచేసారు. గడిచిన సంవత్సరంలో ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఖమ్మం వాసులు వారి మానవత్వాన్ని చాటిన విధానాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ అధ్యాపకులు, హెచ్.ఓ.డిల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలుకై 2025లో ఉధృతంగా ప్రజా పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలు చేయకపోతే 2025 సంవత్సరం అంతా ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఖానాపురం హవేలీ మండల కమిటీ సమావేశంలో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావన్నీ పాక్షికంగా అమలు జరిపి మేం మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం సరైనది కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధానంగా ఖమ్మం నగరంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని నగర పాలన నత్తనడకన సాగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఖమ్మం నగరంలో వేలాదిమంది ఇళ్ల స్థలాలు లేక సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప పథకాల అమలు కావడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులను గుర్తించి వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడం సరైన కాదని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ.. ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో పారిశుధ్య కార్మికులు సరిపోయినంతమంది లేకపోవడం వల్ల పారిశుద్ధం పడకేసిందని వెంటనే అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ఎప్పటికప్పుడు డ్రైనేజీలు, రోడ్లు శుభ్రపరిచి ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి మరియు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా రైతాంగానికి బ్యాంక్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి
ఖమ్మం డిసిసిబి పరిధిలోని మూడు జిల్లాల్లో ఉన్నటువంటి రైతాంగానికి, డిసిసిబి డైరెక్టర్లు పాలక మండలి సభ్యులందరికీ , పిఎ సిఎస్ అధ్యక్షులకు, డైరెక్టర్లకు సహకార బ్యాంక్ అధికారులు ,ఉద్యోగులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రైతులు అందరూ సుఖశాంతు లతో ఉండాలని ,సహకార బ్యాంకులు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ



సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.




## ఖమ్మం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



ఖమ్మం జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు శ్రేయోభిలాషులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాళ్ళ దుర్గ ప్రసాద్ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు . గత సంవత్సర కాలం పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కు జిల్లా కాంగ్రెస్ పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు కృషితో దిగ్విజయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి, ప్రభుత్వం ప్రజాపరిపాలన సాగుతోంది , ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి పనులతో పాటు రైతు సంక్షేమం తో సుపరిపాలన అందిస్తున్న శుభ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2025 సంవత్సరకాలం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలిపారు.

## స్మార్ట్ కిడ్జ్ లో వెల్లివిరిసిన న్యూ ఇయర్ సంబురం

### కేక్ కటింగ్ , నృత్యాలతో సందడే సందడి.

### న్యూ ఇయర్ అక్షరాలతో తీర్చిదిద్దిన రంగవల్లులు.

ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31 ప్రభాత వార్త :



స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం 2025 నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పాఠశాల చిన్నారులు సంబురాలు జరిపారు. ఎన్నో ప్రత్యేకతలు ఉన్న 2025 సమాజంలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ ఆనందోత్సవాలతో వేడుకలు జరిపారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల రంగవల్లులతో తీర్చిదిద్ది న్యూ ఇయర్ కు ఘన స్వాగతం పలికారు. బెలూన్లతో కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య న్యూ ఇయర్ కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ చిన్నారులు నృత్యాలతో మిఠాయిలు పంచుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని మ్యాథమెటికల్ లాజిక్ పరంగా 2025 ప్రత్యేకతను సంతరించుకుందని వివరించారు. నూతన సంవత్సరంలో సమాజమంతటా సంక్షేమ వెలుగులు వెల్లివిరియాలని విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త ఉత్సాహంతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాలి

### భూక్యా చిన్నయ్య నాయక్

రఘునాథపాలెం డిసెంబర్ 31 ప్రభాత వార్త



రఘునాథ పాలెం మండల ప్రజలు కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.




## ప్రజలకు న్యూఇయర్ శుభాకాంక్షలు

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :*



నూతన సంవత్సరంలో పినపాక నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రజలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 2025 సంవత్సరంలో సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రుల సహకారంతో పినపాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అన్ని మండలాల్లో ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. అందరం కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ కొత్త సంవత్సరం సంతోషాన్ని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలకు ప్రోత్సాహం

**- అన్నిరకాలుగా క్రీడాకారులకు సహకరిస్తా**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :*



రాష్ట్రప్రభుత్వం అన్నిగ్రామాల్లో క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారులకు అన్నివిధాలుగా సహకారం అందజేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం కమలాపురం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంతగొప్ప మెగాక్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రత్యేకంగా కమలాపురం యూత్‌సభ్యులకు అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ఓటమిపాలైనవారు నిరుత్సాహపడకూడదని, ప్రతిఒక్కరు స్నేహభావంతో ఉండాలని అన్నారు. తొలుత టోర్నీలో గెలుపొందిన మ్యాగీ టీమ్ సభ్యులకు రూ.20వేలు, రన్నర్స్‌టీమ్ కింగ్స్‌ఎలెవెన్ టీమ్ సభ్యులకు రూ.12వేలు ప్రైజ్‌మనీ, షీల్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కమలాపురం యూత్‌సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :*



మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం డీఎస్పీ రవీందర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కిట్‌లు, రికార్డులను తనిఖీచేసి సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. తొలుత పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్సై ప్రసాద్, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో 107 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**- ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్31 :*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11.58 లక్షల టన్నులకు గాను 12.39 లక్షల టన్నులు సాధించామని, ఏరియాలో 107 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మణుగూరు ఏరియాలో డిసెంబర్ మాసంలో 107 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. గడిచిన మాసంలో రైల్వే ద్వారా 825309 లక్షల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 233574 లక్షల టన్నులు, రోప్ వే ద్వారా 22548 వేల టన్నులు మొత్తం 1081431 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈఏడాది వర్షాలు అత్యధికంగా కురవడం వలన బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతలో వెనుకబడి ఉన్నామన్నారు. అయినప్పటికీ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. కొండాపురం భూగర్భగనిలో నీటిని 10మోటార్ల ద్వారా బయటికి తోడేస్తున్నామన్నారు. ప్రతిరోజు 3200జీపీఎం నీటిని బయటికి పంపుతున్నామన్నారు. నెలరోజుల్లో బొగ్గు ఉత్పత్తి పనులు ప్రారంభించేలా కృషిచేస్తున్నామన్నారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డాక్టర్ శేషగిరిరావు, ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, పార్థ, సింగు శ్రీనివాస్, కె.శ్రీనివాస్, రమేష్‌లు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు క్యాలెండర్ ఆవిష్కరణ

**క్యాలెండర్ ను ఆవిష్కరించిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*అశ్వాపురంటౌన్ ప్రభాతవార్త డిసెంబర్ 31:*



మండల పరిధిలోని మొండి కుంట మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కమటం వెంకటేశ్వరావు ఇంటి వద్ద మంగళవారం దీదిలీళీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అశ్వాపురం మండలం మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని రంగాల్లో మున్నూరు కాపులు రాణించాలని, రాబోయే రోజుల్లో మరెన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఐకమత్యంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు.సంఘం అభివృద్ధి కి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కమటం వేంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు అసా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కాసరబాధ రాములు, కోలా నాగేశ్వరరావు,మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య ,పులి సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, కమటం సురేష్,ఆవుల రవి, నల్లపాటి సత్యనారాయణ ,యువజన సంఘం అధ్యక్షుడు పర్వత నరేష్ మరియు మండల కార్యవర్గ సభ్యులు,గ్రామ కమిటి సభ్యులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమిలీ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

*అశ్వాపురం టౌన్ ప్రభాతవార్త డిసెంబర్ 31:*



అశ్వాపురంలోని ఎమిలీ పబ్లిక్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులైన మీరు మీ తల్లిదండ్రులు మీ కుటుంబాలు ఆనందంతో సంతోషంతో ఉండాలని ప్రతి ఒక్క కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయురాల బృందం కూడా విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాహన తనిఖీలు

*-అశ్వాపురం ప్రభాతవార్త డిసెంబర్ 31:*

మండలంలోని మొండికుంట గ్రామం లో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై తిరుపతిరావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అన్నికులాలకు పెద్దపీట

**- మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 31 :*




రాష్ట్రప్రభుత్వం అన్నికులాలకు, మతాలకు పెద్దపీట వేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పేద ప్రజలకు అందించేవిధంగా కృషిచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరులో రెడ్డి సంక్షేమ సమాఖ్య 2025 క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నికులాల మద్దతుతో, మీఅందరి ఆశీస్సులతో భారీమెజార్టీతో గెలిపించిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, వారి జీవితాల్లో కొత్తవెలుగులు నిండాలని కోరుతూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో రెడ్డిభవన్ నిర్మాణం కొరకు తన పూర్తి సహాయసహకారాలు అందజేస్తానని అన్నారు. తొలుత ఎమ్మెల్యే పాయంను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, శీరపు గణేష్‌రెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అద్యక్షులు తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, అనిల్‌రెడ్డి, రామిరెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఆదిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, శంకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, రామిరెడ్డి, జనార్థన్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

# వీడ్కోలులో తగ్గేదేలే!!..స్వాగతాన్ని ఆపేదేలే..!!!

**-పాఠశాలలు, కళాశాలల్లో లక్కీడీప్‌లు**
**-రోజంతా ఆటపాటలతో అలరారిని విద్యార్థులు**
**-లక్కీడీప్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు**
**-కొత్తసంవత్సరంలోకి గ్రాండ్‌గా ఎంట్రీ**
**-మార్గదర్శినిలో అంబురాన్నింటిన న్యూ ఇయర్ వేడుకలు**





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పాతొక రోత..కొత్తొక వింత అనే విషయాన్ని పక్కనబెట్టి పాత..కొత్త ఒకటే అంటూ విద్యార్థులు జోష్‌గా రోజంతా గడిపారు..పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు..కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పాఠశాలలు, కళాశాలల్లో లక్కీడీప్ మంగళవారం కార్యక్రమాలను, సాంస్కృతిక, వివిధ నాటికలను





నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటుగా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జోష్‌ఫుల్ డ్యాన్స్‌లు..ఆలోచింపచేసే పాటలు, నాటికలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ పలు కార్యక్రమాల్లో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్కీడీప్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో సరదాగా గడిపారు. విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమని అటువంటి గొప్పవాళ్లు పాఠశాల స్థాయిలోనే గొప్పవాళ్లుగా మలచబడుతారన్నారు. నర్సరీ నుంచి కళాశాల విద్య, పీజీ, బీటెక్ వంటి ఉన్నత చదువుల్లో విద్యాబోధన చేసే ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థికి అవసరమని పాఠ్యపుస్తకానికి, విద్యార్థికి మధ్య వారధివంటివాడు ఉపాధ్యాయుడని, పాఠ్యాంశాల్లోలేని కొత్త విషయాలను, విషయపరిజ్ఞానాన్ని, సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని విద్యార్థులకు చేర్చేది చెప్పేది ఉపాధ్యాయుడేనన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు మంచిని గ్రహించి చెడును వదిలిపెట్టాలని చెడు ఎంతవేగంగా వస్తుందో అంతే వేగంగా జీవితం చీకటిమయంగా మారుతుందని పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆశలు, ఆశయాలతో ముందుకు సాగాలని తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు యాదగిరి రాంబాబు, ఆర్వపల్లి రాధాకృష్ణ, ఉపాధ్యాయబృందం ఓభల్లోజు వెంకన్న, కంది గోపి, భగవాన్‌దాస్, నాగరాజు, చిరంజీవి, ఆనంద్, అజీజ్, ఆవుల భాస్కర్‌రావు, అరుణ, ఓభల్లోజు విజయశ్రీ, రాజకళ, షాహెదా, రోజ, రజిని, దిండిగాల హరిత, సాగరిక, సారిక, యాస్మీన్, మానస. స్రవంతి, లక్ష్మణ్, లావణ్య, సిందూ, పరమేశ్వరి, వెంకట్ ఉల్లాసంగా..ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అన్నారం సరస్వతీ బ్యారేజ్ వద్ద నిపుణుల బృందం పరీక్షలు పూర్తి..!

**సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరీక్షలు పూర్తి**
**భూగర్భంలోని లీకేజీలను పరీక్షించిన అధికారులు**
**ఇరిగేషన్ శాఖ అధికారులకు ఎన్డీఎస్ఏ రిపోర్టు**



కాళేశ్వరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం సరస్వతీ బ్యారేజ్ లో సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం పరీక్షలు పూర్తి చేసింది. పూణేకు చెందిన సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో పరీక్షలు పూర్తయ్యాయి. ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ) ఆదేశాలతో ప్యార్లల్ సీస్మిక్ వేవ్ మెథడ్ పరీక్షలను అధికారులు పూర్తి చేశారు. గతంలో రెండు సార్లు, ప్రస్తుతం ఆది, సోమవారాల్లో రెండు రోజుల పాటు పరీక్షలు నిర్వ హించారు. బ్యారేజ్ లో అప్, డౌన్ స్ట్రీమ్లలో 42 వెంట్లో కంప్యూటర్ చిత్రీకరణ ద్వారా భూగర్భంలోని లీకేజీలను అధికారులు పరీక్షించారు. బ్యారేజ్ లోని 3, 4 బ్లాకుల్లోని వెంట్ల వద్ద పరీక్షలు జరిపారు. సీడబ్ల్యూపీఆర్ఎస్ నిపుణుల బృందం ఈ రిపోర్టులను ఇరిగేషన్ శాఖ అధికారులకు అందజేస్తుందని, వారు ఎన్డీఎస్ఏకు సమర్పిస్తారని ఇంజనీర్లు తెలిపారు. ఎన్డీఎస్ఏ సూచించిన పరీక్షలను అన్నారం బ్యారేజ్ లో రూ.1.13 కోట్ల వ్యయంతో ఇరిగేషన్ శాఖ చేపట్టింది. జియోఫిజికల్ పరీక్షలు చేయాల్సి ఉంది. ఈ పరీక్షల నివేదికలు అందజేసిన తర్వాత ఎన్డీఎస్ఏ లీకేజీలపై రిటైనింగ్ వాల్ భూగర్భంలో నిర్మాణం చేపట్టనున్నారా.. లేదా గ్రౌటింగ్ తో మరమ్మతులకు ఆదేశించనున్నారా..? అనేది తెలియాల్సి ఉంది. వారి వెంట బ్యారేజ్ ఈఈ యాదగిరి, సీడబ్ల్యూపీఆర్ఎస్ బృందం సభ్యులు ప్రశాంత్, శివాంగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.

# భద్రాద్రి నుంచి హైద్రాబాద్‌కు సూపర్‌లగ్జరీ బస్సులు పునఃరుద్దరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : నుంచి భద్రాచలం నుండి బీహెచ్ఈఎల్ వరకు సూపర్ లగ్జరీ బస్సుల బుధవారం జనవరి 1వతేదీ నుంచి పునరుద్ధరిస్తున్నామని భద్రాచలం ఆర్డీసీ డిపో మేనేజర్ తిరుపతి మంగళవారం తెలియజేశారు. భద్రాచలం నుండి ఉదయం 10.00 గంటలకు, రాత్రి 20.45 గంటలకు బస్సు బయలుదేరుతుందని అన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి ఉదయం 05.45 గంటలకు, రాత్రి 20.30 బస్ బయలుదేరుతుదుందన్నారు. ఈ బస్సులు భద్రాచలం, ఖమ్మం, ఎంజీబీఎస్, కూకట్‌పల్లి మీదుగా బీహెచ్ఈఎల్ వెళ్తుందని ,అదేవిధంగా ఉదయం 10.00 గంటలకు బీహెచ్ఈఎల్ బయలుదేరిన డ్రైవర్ 19.15 గంటలకు చేరుకుని బీహెచ్ఈఎల్‌లో 10.30 నిమిషాల విశ్రాంతి తీసుకొని మరుసటి రోజు 5.45 కి డ్యూటీ ప్రారంభిస్తాడని అన్నారు. 20.45కు బీహెచ్ఈఎల్‌కు మొదలైన డ్రైవర్ 05.15 గంటలకు చేరుకుని అక్కడ 15.15 నిమిషాలు విశ్రాంతి తీసుకొని 20.30కు డ్యూటీ స్టార్ట్ చేస్తాడని అన్నారు. మియాపూర్ డిపోనుంచి భద్రాచలం నడుచు 5 సర్వీసులకు ఒక్క సర్వీస్‌కు 2 రోజుల డ్యూటీ మాత్రమే ఇవ్వబడుతుందని, కానీ భద్రాచలం డిపో కార్మికులకు ఒక్కరికే 3 రోజులు, ఒక్కరికే 2 రోజులు డ్యూటీ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసించండి

నెల్లికుదురు,డిసెంబర్ 31, ప్రభాతవార్త: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేఖ విధానాలను అవలంబిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ...దేశంలో పరిపాలిస్తున్న బిజేపి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా ప్రజల్లో ఉన్మాదాన్ని రెచ్చగొడ్తూ కాలయాపన చేస్తు దేశాన్ని అప్పులపాలు చేస్తుందని, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన మోడీ హయాంలో ఉద్యోగాలు పోయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# జీఎంను కలిసిన 21ఫిట్ అఖిలపక్షం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు సింగరేణి ఏరియా జీఎంను 21ఫిట్ అఖిలపక్షం ఆధ్వర్యంలో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ముందుగా జీఎం వీసం కృష్ణయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేకే ఉపరితలగని ఎక్స్‌టెన్షన్‌లో బాగంగా పసపలి గని తవ్వకాల విషయంలో నిర్వాసితులను ఆదుకోవాలని ముఖ్యంగా 21 ఫిట్ ఏరియాలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పన, ఉపాధి వంటి విషయాలను పరిశీలించి అమలు చేయడంలో ముందుండాలని అన్నారు. స్పందించిన జీఎం సమస్యల సాధ్యాసాధ్యాలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నభి, విజయలక్ష్మినగర్ మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, సిపిఐ నాయకులు వడ్ల శ్రీను, మంచాల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకుడు, కాంగ్రెస్ నాయకులు ఎట్టి హరికృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తెదేపా నాయకులు క్లింట్‌రోచ్, ముళ్ళ మొగిళి, ఎన్డీ నాయకులు లాలు, గుళ్ళ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైలును సందర్శించిన జడ్జి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లెందు సబ్‌జైలును మంగళవారం సందర్శించారు. జైలులో ఖైదీలకు అందుతున్న సదుపాయాలను స్వయంగా పరీక్షించారు. ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అనే అంశాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జైలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జైలులో ఖైదీలందరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక సదుపాయాలను కల్పించాలని, మెనూ ప్రకారం సమయానుసారం బోజనం అందించాలని సూచించారు. ఆర్థిఖ స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరెంటెండ్ ఎన్.చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సీహెచ్.బుజంగరాజు, సబ్‌జైల్ సిబ్బంది కె.శ్రీనివాస్, బి.శాంతి స్వరూప్, టి నవీన్, లీగల్ హెయిడ్ న్యాయవాదులు కే.ఉమామహేశ్వర్‌రావు, కీర్తి కార్తీక్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులతో న్యూఇయర్ వేడుకలు జరుపుకోండి -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త:



కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో న్యూఇయర్ వేడుకలను జరుపుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా నియోజకవర్గ ప్రజలకు ఆయన 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆంగ్ల సంవత్సరంలో మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని, నూతన ఏడాది మీరు వేసే ప్రతీ అడుగు చేసే ప్రతీ పనిలో విజయం సాధించాలని కోరారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన చైతన్య విద్యార్థులు



భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు "ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్" మొదటి లెవెల్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ వీరాల అనిల్ తెలిపారు. విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్ డీన్ స్వామి మాట్లాడుతూ ఐ. ఎన్. టి. ఎస్. ఓ లో మూడు నుండి 10వ తరగతి విద్యార్థులు గణితంలో 51 మంది, సైన్స్ లో 17 మంది, ఆంగ్లంలో 20 మంది, రీజనింగ్ లో 9 మంది, సోషల్ లో 37 మంది మొత్తంగా 134 మంది విద్యార్థులు ఫిబ్రవరి 2న 2025లో జరగబోయే రెండో లెవెల్ పరీక్షకి ఎంపికైనారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ స్వామి , ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ ఇన్చార్జ్ భాస్కర్, ప్రైమరీ ఇన్చార్జి నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

భూపాలపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పట్టణంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. పార్టీ నాయకులు కేకును కట్ చేసి మిఠాయిలు పంచుకోవడం జరిగింది. పార్టీ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 2025కొత్త సంవత్సరం అందరికి మంచి జరగాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను జనవరి 25వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ పార్టీ ఆవిర్భా వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాతరాజు సతీష్,గోనెల తిరుపతి, పీక రవి, యాకుబ్ పాషా, కాంతా రావు,రాజేష్,కృష్ణ,లావణ్య, రజిత శ్రీలతసంధ్యవాసంరజిత పాల్గొన్నారు.

## జిల్లాలో 85శాతం ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి

నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే 85శాతం వరకు పూర్తి అయ్యిందని జిల్లా గృహ నిర్మాణశాఖ ఈఈ బి.శ్రీనివాస్ వెల్లడించారు. మంగళవారం కొత్తకొత్తూరు, తిరుమలాపురం గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులను ఆయన స్వయంగా కల్సి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే బృందంకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఈఈ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లాలో ముమ్మరంగా చేపట్టినట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 3.57 లక్షల ఇళ్లను సర్వ చేయాల్సి ఉండగా వాటిలో ఇప్పటి వరకు 85శాతం పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. మిగిలిన 15శాతం వివిద కారణాల వలన జాప్యం జరుగుతుందన్నారు. జిల్లాలో పలు చోట్ల సర్వే నమోదులో ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు ఉంటే కొంత మంది సర్వే బృందం అద్దె నివాసంలో ఉంటున్నారని నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. సర్వే బృందాలు ఆవిధంగా నమోదు చేయవద్దని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎటువంటి నిభందనలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూర్ చేయాలని నేలకొండపల్లి మండల బీజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ హౌజింగ్ ఈఈ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య, ఎంపివో సిహెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని చండీగఢ్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యుత్ కార్మికులు, ఇంజనీర్లు చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా దమ్మపేటలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ దాదాపు అన్ని రాష్ట్రాల్లో విద్యుత్ స్మార్ట్ మీటర్‌లు నెలకొల్పడం ద్వారా దొడ్డిదారిన ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఉపందుకున్నాయని అన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యుత్ రంగ కార్మికులు వీరోచితమైన పోరాటం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా దక్షిణ హైదరాబాద్ సర్కిల్ విద్యుత్ పంపిణీ సేవలను ఆదాని గ్రూపుకు కట్టబెట్టడానికి చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, సత్యవతి, కుమారి, జయ, నాగమణి, బుల్లెమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో నూతన ఏడాది సందడి



దమ్మపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

మండల కేంద్రం దమ్మపేటలో మంగళవారం నూతన ఏడాది సందడి నెలకొంది. 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు గాను దమ్మపేటలోని ప్రధాన సెంటర్‌లో మిఠాయిలు, రంగవల్లుల కోసం వివిధ రకాల రంగుల దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో విద్యుత్ దీపాలతో సెంటర్‌లో సందడి నెలకొంది. అంతే కాకుండా మహిళలు గృహ సముదాయాల వద్ద నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ రంగవల్లులను సిద్ధం చేస్తూ బిజీ బిజీగా కనిపించారు.

## తహశీల్దార్‌కు మున్నూరు కాపు సంఘం వినతి



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:

అశ్వారావుపేట మండల మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్‌ను కలుసుకున్న మున్నూరు కాపు సంఘ కమిటీతో పాటు కుల పెద్దలు మాట్లాడుతూ మున్నూరు కాపు కుల దృవీకరణ పత్రాలను విద్యార్థులకు త్వరితగతిన అందజేయాలని కోరారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ తనవంతుగా పూర్తి సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు, కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు, చిట్టి నాగేంద్రరావు, చిక్కం గోపాలకృష్ణ, యుఎస్ ప్రకాశరావు, పాశం రామారావు, కట్టా సుబ్బారావు, లక్కినేని వెంకట రమణ, తిరమలశెట్టి అప్పారావు, నాగేశ్వరావు, బాబి, కొల్లు రమేష్, నరాల శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఉత్సాహభరితంగా రంగవల్లి పోటీలు



దమ్మపేట ,ఏజెన్సీ, డిసెంబర్ 31 ప్రభాత వార్త

స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా రంగవల్లి పోటీలను నిర్వహించారు. రంగవల్లి పోటీలలో విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని మానస, ద్వితీయ బహుమతిని డి. ప్రశాంతిలు గెలుపొందారు. విజయా తలకు ప్రిన్సిపల్ మేడిది వెంకటరత్నం బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థుల తో పాటు వారి తల్లులు పాల్గొనే విధంగా రంగవల్లి కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకటరత్నం ,మేడిది రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి

దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 31 ప్రభాత వార్త :

మండల పరిధిలోని రామచంద్రపురం , వడ్లగూడెం గ్రామ శివారులో కోడిపందాల స్థావరాలపై మంగళవారం పోలీసులు దాడి చేసి నాలుగు కోడిపుంజులు, 5 ద్విచక్ర వాహనాలు, రూ : 5,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకున్నామని, మరో ఏడుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని తెలిపారు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగకు ఎవరైనా ఆర్గనైజ్ చేసి కోడిపందాలు, జూద స్థావరాలు నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పేటలో న్యూఇయర్ స్వాగత వేడుకలు



అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు గాను ఇంటిముందు ముగ్గులు వేస్తూ మహిళలు సందడి చేశారు. మండల కేంద్రం అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం నూతన ఏడాది స్వాగత సందడి నెలకొంది. పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో ప్రత్యేక టెంట్‌లను ఏర్పాటు చేసి మిఠాయిలు, రంగవల్లులను విక్రయించారు. అంతే కాకుండా రెస్టారెంట్‌లు, హోటల్స్‌తో పాటు ప్రత్యేకంగా కొందరు పలు రకాల ఆఫర్‌లను ప్రకటిస్తూ బిర్యానీలు అమ్మడం జరిగింది. మద్యాం దుకాణాల వద్ద మద్యం ప్రియులతో రద్దీ నెలకొంది. మహిళలు గృహ సముదాయాల వద్ద, దుకాణాల వద్ద, పాఠశాలల వద్ద నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు గాను దుకాణాల వద్ద పలు రకాల రంగులను కొనుగోలు చేశారు. మహిళలు, చిన్నారులు, యువతులు గృహాల ముందు ఆకర్షణీయమైన ముగ్గులు వేస్తూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సిద్ధం అయ్యారు. కాగా పోలీస్ శాఖ న్యూఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు గాను పలు ఆంక్షలను విధించింది.

# విలువలను కాపాడాల్సిన బాధ్యత విలేకరులదే

**పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి**

**కారేపల్లి మండలం నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక**

*కారేపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):*

బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజ విలువలను కాపాడాల్సిన బాధ్యత విలేకరులదేనని నేటిసమాజంలో పాత్రికేయుల ప్రాముఖ్యత ఎంతో గొప్పదని, సమాచారాన్ని ప్రజలకు చేరవేసే సందర్భంలో వాస్తవికత ఉండాలని కారేపల్లి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కారేపల్లి లో ప్రెస్ క్లబ్ సమావేశం ఏర్పాటు చేశారు. సంవత్సరకాలం పూర్తి కావడంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మరొకసారి సీనియర్ పాత్రికేయులు భీమవరపు శ్రీనివాసరావును ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ రాము, కోశాధికారిగా పాలిక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కొత్తూరు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా బానోత్ బాలు నాయక్, గౌరవ అధ్యక్షుడిగా కొండపల్లి వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కమిటీ సభ్యులను మండల పాత్రికేయులు



సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మరొకసారి ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక సమాజంలో సామాజిక మాధ్యమాల విస్తృతి విపరీతంగా పెరగడంతో ఏది నిజమైన సమాచారం అని తెలుసుకోవడం క్లిష్టతరంగా మారింది అన్నారు. పాత్రికేయులు సాంకేతిక పరిజ్ఞానం అందుకోవడంతోపాటు, సమాచారాన్ని పాఠకులకు చేరవేసే క్రమంలో వాస్తవికతకు ప్రాముఖ్యత ఉండాలన్నారు. నేటికీ పత్రికలకు ప్రాధాన్యం లభిస్తుంది అంటే కేవలం గత కాలపు విలువలతో కూడిన పత్రిక రచనలతోనే సాధ్యమైందన్నారు. భవిష్యత్తు తరాలకు సైతం అదే విలువలను ఇవ్వాల్సిన బాధ్యత నేటి పాత్రికేయులపై ఉందన్నారు. సమాచారాన్ని పాఠకులకు చేరవేసే సమయంలో అన్ని విధాలుగా విశ్లేషణ చేసుకోవాల్సిన బాధ్యత సదరు విలేకరిపై ఉందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వార్తలు రాస్తే సమాజంతో పాటు వ్యక్తిగతంగా సైతం ఇబ్బందులకు కావాల్సి వస్తుందని సూచించారు. మండలంలో సుదీర్ఘంగా పనిచేసిన పాత్రికేయులు ఉన్నారని, ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న ఇంటిస్థలం, ఇళ్ల మంజూరు, ఇతర అనేక సమస్యలను ప్రభుత్వ, అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండల ప్రజలందరికీ ప్రెస్ క్లబ్ తరపున నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపూరి లక్ష్మీనారాయణ, అనంతరపు వెంకటాచారి, దమ్మాలపాటి కృష్ణ, పగడాల నాగేశ్వరరావు, చిన్ని ప్రవీణ్ కుమార్, ముక్కా వెంకటేశ్వర్లు, జంగా నరేష్, ధారావత్ కళ్యాణ్, కేతిమళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఉద్యోగవిరమణ పొందిన ఏఐటీయూసీ నేత వీరయ్య

*కారేపల్లి డిసెంబర్, 31, (ప్రభాతవార్త)*



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ మాదారం డోలమైట్ మైన్ నందు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన యూనియన్ నేత ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్యను మైన్స్ డీజీఎం జయరాజు పూలమాలతో శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. మాదారం డెవలప్మెంట్ మై నందు 1991 అక్టోబర్లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కొల్లి వీరయ్య 33 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అధికారుల మన్ననలన చూరగొనడంతోపాటు కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడంలో యూనియన్ పరంగా సఫలీకృతుడయ్యాడు. ఈ సందర్భంగాడీజీఎం మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని అభినందించారు.ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన వీరయ్య అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. సన్మాన గ్రహీత వీరయ్య మాట్లాడుతూ విధుల నిర్వహణలో సహకరించిన మైన్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. యాజమాన్యానికి తోటి కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ చిట్టి రాజు మైన్స్ అధికారి కే సురేష్ ఉద్యోగులు బి వీరు బాలాజీ శివలాల్ శంకర్ జి ప్రభాకర్ చందు బి శ్రీను కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ కొల్లి భద్రమ్మ వెంకటేష్ సాహిర స్నేహ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధం..!

**ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్**

*కాటారం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త)*

కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న జమిలీ ఎన్నికలు రాజ్యాంగ విరుద్ధమని ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షులు పీక కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. సోవియట్ విప్లవం పతనం ఐన తరువాత పెట్టుబడి దారీ వ్యవస్థ పుంజుకొని సామ్రాజ్య వాద దేశాలు మూడవ ప్రపంచ దేశాల సహజ వనరులు దోచుకునేందుకు యుద్ధాలను అయుద్ధంగా ఎంచుకున్నాయని అన్నారు. ఉదార వాద ఆర్థిక విధానాల వలన ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభం ఎదురుకుంటుందని అన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చెయుస్తుందని, అమెరికా తన ఆయుధ వ్యాపారం వృధి కొరకు దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తుందని జమిలీ ఎన్నికల వల ఏక పార్టీ (బిజే పి)పాలన వస్తుందని, అది మనువాద హిందుత్వ సూత్రాలకు అనుగుణంగా పాలిస్తుందని, ఇది నిమ్న వర్గాల ప్రజల జీవితాలలో చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. నల్ల చట్టాలు అమలు చేస్తూ రాజ్యాంగ బద్ద సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని, బీజేపీ తీరు ఎన్నికల వరకే హిందువులం, బంధువులం అని ఆ తరువాత శ్రామిక వర్గ ప్రజల మధ్య కులం, మతం అంటూ వైరుధ్యాలు సృష్టిస్తుందని పీక కిరణ్ అన్నారు.

## జయదేవ్ ఇండేన్ గ్యాస్ ఆధ్వర్యంలో ఘనంగా 9వ వార్షికోత్సవ వేడుకలు

*కాటారం, డిసెంబర్ 31, (ప్రభాతవార్త)*

కాటారం మండలకేంద్రంలోని జయదేవ్ ఇండేన్ గ్యాస్ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వాహకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు, గ్యాస్ వినియోగదారులకు నూతన సంవత్సర 2025వ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతిఒక్కరు ప్రభుత్వం విధిస్తున్న గ్యాస్ సబ్సిడీని వినియోగించుకోవాలని కోరారు. ఎవరికైనా గ్యాస్ సబ్సిడీ పై సందేహాలు ఉంటే గ్యాస్ ఏజెన్సీ కి వచ్చి సమస్యలను నివృత్తి చేయనుకోవాలన్నారు. జయ్ దేవ్ ఇండేన్ గ్యాస్ ప్రొప్రైటర్ గుగులోత్ దేవరాజ్ నాయక్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

*చిట్యాల, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):*

ఫర్టిలైజర్స్ , పెస్టిసైడ్స్ డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్ రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పలు ఎరువుల మందుల షాపు లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువు కు బిల్లులు ఇవ్వాలని అన్నారు. ఎరువుల బస్తాల ధరల వివరాలను నోటీసు బోర్డు పై రాసి ఉంచాలని అన్నారు. అవకతవకలకు పాల్పడే డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్ ఛార్జ్ ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈ వోలు ఉన్నారు.

## నీటి తొట్టిలో పడి బాలుడు మృతి



*జూలూరుపాడు, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):*

ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని మాచినేని పేట తండాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి... మాచినేనిపేట తండాకు చెందిన లకావత్ శివాని – మనోజ్ దంపతుల కుమారుడు మంజునాథ్( 2) నీటి తొట్లో పడి మృతిచెందాడు. కళ్ళముందే ఆడుకుంటూ ఉన్న చిన్నారి బాలుడు ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మృతి చెందటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

## అంగన్వాడీ కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు



*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):*

మండలంలోని శ్రీనగర్ పంచాయతీలో ఉన్న ఇందిరానగర్, శ్రీనగర్, సాయినగర్ అంగన్వాడీ కేంద్రాల్లో అంగరంగ వైభవంగా న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు. ఆ వేడుకలకు ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి, శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు కొల్లు పద్మ పాల్గొని నూతన సంవత్సరానికి వెల్కమ్ స్వీటుగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,పుష్ప,అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మి,పద్మ, ఆదిలక్ష్మి, అంజమ్మ, విజయశ్రీ, సరోజిని, సుజాత, గంగ, నిరోష, దేవి, చంద్రకళ, రత్నమ్మ, భారతి, అశ్విని, ఆయమ్మలు మణి, మల్లమ్మ. పద్మ, జయంతి పిల్లలు పిల్లల తల్లులు పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## జిల్లా ప్రజలకు రాజేశ్వర్ ఎంటర్ ప్రైజెస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

*చుంచుపల్లి, డిసెంబర్ 31 - (ప్రభాతవార్త):*



జిల్లా ప్రజలకు రాజేశ్వర్ ఎంటర్ ప్రైజెస్ యాజమాన్యం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రం సమీపంలోని విద్యానగర్ కాలనీ ఆంజనేయస్వామి గుడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తమ షాపులో అన్ని రకాల హార్డ్వేర్, ప్లైవుడ్, గ్లాస్, అల్యూమినియం, ఫిటింగ్స్, డబ్ల్యూపీవీసీ డోర్స్, ఉడ్ డోర్స్ లభిస్తాయని అన్నారు. జిల్లా ప్రజలు, తమ కస్టమర్ దేవుళ్లకు, రైతులకు అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

*పర్వతగిరి, డిసెంబర్ 31, (ప్రభాతవార్త)*

అలుపెరుగక విద్యార్థుల సమస్యల పరిష్కారం కృషి చేసే విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ పార్టీ అని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ అన్నారు. మంగళవారం మోడల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రశాంత్ జెండా ఆవిష్కరించారు.స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే లక్ష్యాలతో నిరంతరం విద్యార్థుల సమస్యల గురించి అలుపెరుగని పోరాటాలు విజయాలు సాధిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఎన్ఈపీ 2020పై పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు.

## జిల్లా ప్రజలకు నయీం ఖురేషి నూతన సంవత్సర శుభాకాంక్షలు....

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*



రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు జిల్లా ప్రజాలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో జీవించే ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని, మీరు కోరుకున్న ప్రతి కల ఈ 2025 సంవత్సరంలో నెరవేరాలని ప్రతి ఒక్కరూ స్నేహభావంతో భారతీయులుగా మెలగాలని, నూతన సంవత్సరంలో మీకు భగవంతుడి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని భగవంతుడు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, విజయం, స్నేహం, ప్రేమ, శాంతి, సంతోషం మరియు అందరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని అంతులేని ఆనందం శ్రేయస్సు ఆరోగ్యం సంపాదనలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

*కొత్తగూడెం, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*





జిల్లా ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవంత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని, కులమతాలకతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించి సమాజంలో శాంతిని నెలకొల్పే విధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేదిలేదని, ప్రభుత్వంతో కోట్లాది నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

*జూలూరుపాడు, డిసెంబర్ 31 - ప్రభాతవార్త:*

పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికి పరేడ్ తీసుకొని, పోలీస్ స్టేషన్‌లో ఈ సంవత్సరం నమోదు అయినటువంటి కేసుల గురించి, కేసు సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వెలిబుచ్చారు. సిబ్బంది పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరు, ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తు వేగవంతం చేసి ముద్దాయిలకు శిక్షపడేలా కోర్టు సిబ్బంది పనిచేయాలని తెలియజేసినారు. ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి వారి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బాధావత్ రవి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్ -6ద్విచక్ర వాహనాలు స్వాధీనం

*నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

ముజ్జుగూడెం క్రాస్ రోడ్డు వద్ద నేలకొండపల్లి పోలీసులు వాహనాలను తనికీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు ద్విచక్రవాహనాల దొంగలను పట్టుకున్నారు. వారిని విచారించగా గూడూరు, సూర్యాపేట, నేలకొండపల్లి తదితర ప్రాంతాలలో పలు వాహనాలను చోరీ చేసినట్లు నిర్ధారించినట్లు మంగళవారం పోలీసు స్టేషన్ నందు విలేకరులకు కూసుమంచి సిఐ సంజీవ్ తెలిపారు. చోరి చేసిన వారి వద్ద నుంచి 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ వాహనాల చోరీకి పాల్పడిన బోదులబండ గ్రామంకు చెందిన చల్లా నవీన్, దండగల వీరబాబు, అనంతు నాగేంద్రబాబుల పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరొకరు పరారీలో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలోఎస్సై పి.సంతోష్చఎస్సై నాగరాజు పాల్గొన్నారు.

## భక్తరామదాసు మందరంలో పూజా మహోత్సవం

*నేలకొండపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు మంగళవారం శ్రీసీతారామచంద్రస్వామి దేవతా మూర్తులకు ఘనంగా పూజా మహోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను అలంకరించి పల్లకిలో కూర్చుండబెట్టి మందరిం చుట్టూ తిరుప్పావై చదువుతూ మహిళలు ప్రదక్షిణలు చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

*తల్లాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



తల్లాడ మండల ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని ఎంపిడిఓ మిట్టకోల చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. గడిచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు.

### మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...



రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రెవెన్యూ పరంగా సమస్యలు తీర్చడం కోసం భూమాత అమలుచేయడం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం కావాలని కోరుతున్నట్లు తహశీల్దార్ ఏ. వనజ వెల్లడించారు. మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కొత్త ఏడాదిలో అందరూ ఆరోగ్యం, ప్రశాంతంగా జీవించాలని కోరారు.

### కొత్త ఏడాది, కొత్త ఆశలు..



ఎంపిపిఓ కొండపల్లి శ్రీదేవి మాట్లాడుతూ మండల ప్రజలు కొత్త ఏడాది, కొత్త ఆశలు, కొత్త కోరికలు, కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలు, కొత్త నిర్ణయాలు, కొంత ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు, నూతన సంవత్సరంలో సరదాగా గడపాలని ఆకాంక్షించారు.

### నూతన ఆలోచనలతో ప్రజలు లక్ష్యాలను సాధించుకోవాలి...



మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనాస్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో ప్రజలు లక్ష్యాలను సాధించుకోవాలని ఆకాంక్షించారు. నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని కోరారు. అలాగే నోరు లేని జీవాల పట్ల ప్రతి ఒక్కరూ జాలి, దయ చూపాలని కోరారు.

### పంచాయతీ అభివృద్ధికి కృషి



తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్. కృష్ణారావు మాట్లాడుతూ తల్లాడ పంచాయితీ అభివృద్ధికి కృషిచేయడం జరుగుతుందని నూతన సంవత్సరంలో పంచాయితీ పరిధిలోని గృహ యజమానులు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి ప్రగతిలో తోడ్పాటునందించాలని నూతన సంవత్సర ప్రజలందరికీ మేలు జరగాలని కోరారు.

## టీఎస్ యూటిఎఫ్ డైరీ, కేలండర్ ఆవిష్కరణ



*పెనుబల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలంలోని జట్పిహెచ్‌ఎస్ విఎం. బంజర పాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఎన్. సత్యనారాయణ చేతుల మీదుగా టిఎస్ యూటిఎఫ్ డైరీ, వాల్ కేలండర్, స్టిక్కర్, కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వివి. రామారావు, మండల శాఖ అధ్యక్షులు జి. వీరస్వామి, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కెఎస్‌ఎస్. రాజు, బి. రాము, ఏ. మణిరాం, వి. వెంకటేశ్వరరావు, టి. వందనం, ఎం. వెంకటేశ్వర్లు పి.శ్రీనివాస్, కె. మాధవి, ఆర్. లావణ్య, షేక్ జాన్‌బి తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## సింగరేణి రిటైడ్ ఉద్యోగులకు ఘనసన్మానం..



*సత్తుపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త*

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న పిట్ట నారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , సత్యనారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , ఉద్యోగులను సత్తుపల్లి జేవిఆర్ ఓసీలో ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ల్లుపాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్ట నారాయణ , సత్యనారాయణ లు భారత సైనిక దళం ( డిఫెన్స్ ) లో సుమారు 20 సంవత్సరాలు కీలక విభాగాలలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సింగరేణిలో గత 16 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో సెక్యూరిటీ గార్డ్ గా నియామకమై సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడుతూ రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని ఈ సందర్భంగా అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారని పదవి విరమణ పొందిన ఉద్యోగులు పిట్టా నారాయణ , సత్యనారాయణ లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , ప్రసన్న , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , కనకయ్య నాయకులు తిరుమలరావు , కిషన్ రావు , చాంద్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , రాజేందర్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్త ఉత్సాహం కొనసాగాలి

*- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి*

*కల్లూరు, డిసెంబర్ 31, ప్రభాతవార్త*



కొత్త ఏడాది, కొత్త ఆశలు, కొత్త కోరికలు, కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలు, కొత్త నిర్ణయాలు, కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కల్లూరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటింటా ఆనందాలు.. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## సబికులను ఆకట్టుకున్న కృష్ణారావు పద్యాలు

*కామేపల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:*

ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఖమ్మం పట్టణానికి చెందిన కొత్తపల్లి కృష్ణారావు తెలుగు వెలుగై ప్రసరించాలన్న కవితకు ప్ర



ముఖ చలన చిత్ర కవులు రస రాజు, భువన చంద్ర చేతుల మీదుగా సత్కారం అందుకోన్నారు. ముగింపు వేడుకలలో పొట్టి శ్రీరాములు, చెరుకూరి రామోజీరావు ప్రధాన వేదికపై కొత్తపల్లి కృష్ణారావు ఆలపించిన నర్తనశాల చిత్రంలో ఏనుంగునెక్కి వంటి పద్యాలు సభికులను, వేదిక మీద నున్న డా॥ పద్మ విభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, డా॥ గుత్తికొండ సుబ్బారావు, మండలి బుద్ధప్రసాద్, డా॥ జేవీ పూర్ణచందు నుండి ప్రత్యేక ప్రశంసలు కొత్తపల్లి కృష్ణారావు అందుకోవడం విశేషం.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

### ఫణిగిరి టూ నాగార్జునసాగర్ వయా నేలకొండపల్లి

# బుద్దిస్ట్ సర్క్యూట్ ఏర్పాటుకు ప్రణాళిక

-బౌద్ధస్తూపం పర్యాటకంగా ఆకర్షించేందుకు చర్యలు

-అమరావతి లాగా బౌద్ధస్తూపం క్షేత్రం అభివృద్ధి

-పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములునాయక్

*నేలకొండపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):* బుద్దిస్ట్ ప్రాముఖ్యత గల ప్రాంతాలను కలుపుతూ బుద్దిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తున్నట్లు పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములునాయక్ వెల్లడించారు. ఫణిగిరి టూ నాగార్జునసాగర్ వయా నేలకొండపల్లి ప్రాంతాలలోని బౌద్ధక్షేత్రాలను కలుపుతూ బుద్దిస్ట్ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణను రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి సమీపంలోని బౌద్ధస్తూపం క్షేత్రంను రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్



తుంబూరు దయాకర్‌రెడ్డితో కల్సి పురావస్తుశాఖ, పర్యాటకశాఖ ఉన్నతాధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా పురావస్తుశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములునాయక్ విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెం, నేలకొండపల్లి, ఫణిగిరి,



గాజులబండ, చాద, నాగార్జునసాగర్ ప్రాంతాలు అన్నింటికి హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ చేస్తున్నామని ఆయన చెప్పారు. చాద అనే గ్రామం బుద్దిస్ట్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ మధ్యనే అక్కడ పురావస్తు త్రవ్వకాలు చేపట్టామని ఆయన అన్నారు. ఫణిగిరి ప్రక్కన ఉన్న గాజులబండలో కూడా బౌద్ధస్తూపం ఉందన్నారు. అక్కడ నుంచి నేలకొండపల్లి, కోరుకొండ, సాగార్జునసాగర్ వరకు అన్నింటిని కలుపుతూ బుద్దిస్ట్ సర్క్యూట్‌లాగా పురావస్తుశాఖ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. బౌద్ధస్తూపం క్షేత్రం అభివృద్ధి కోసం చేపదుతున్న అభివృద్ధి పనులను పురావస్తుశాఖ, పర్యాటకశాఖ అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డికి పురావస్తుశాఖ, పర్యాటకశాఖ అధికారులు వివరించి చెప్పారు. పర్యాటకులను బుద్దిస్ట్‌లను ఆకర్షించే విధంగా ఇక్కడి బౌద్ధస్తూపం క్షేత్రం వద్ద తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తుంబూరు దయకర్‌రెడ్డి అధి కారులకు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తుశాఖ అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్, ఇంజనీర్ నర్సింహరావు, పర్యాటకశాఖ ఎస్ఈ సరిత, జిల్లా టూరిజం అధికారి సుమన్‌చక్రవర్తి, డిఈ రామకృష్ణ, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఆర్ఐ అల్లం రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, కొర్లకుంట నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మినర్స య్య, ఎడవల్లి నాగరాజు

### బౌద్ధస్థూపంను సందర్శించిన విదేశీ పరిశోధకులు

**చరిత్ర వివరించిన పురావస్తు పరిశోధకులు శివనాగిరెడ్డి**



*నేలకొండపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):* నేలకొండపల్లి సమీపం లో గల బౌద్ధమహా స్థూపాన్ని మంగళవారం విదేశీ బౌద్ధ పరిశోధకులు సందర్శించారు. బౌద్ధస్థూపం చుట్టూ వారు తిరిగారు. పరిసరాలను పరిశీలించారు. దక్షిణ భారత దేశం లోనే అతిపెద్దది అయిన బౌద్ధస్తుపాన్ని వారు చూసి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారని పురావస్తు పరిశోధకుడు, బుద్ధవనం కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. తెలంగాణ బౌద్ధ స్థావరాల అధ్యయనంలో భాగంగా న్యూజిలాండ్ కు చెందిన ప్రొ.సారా, ఆస్ట్రేలియాకు చెందిన ప్రొ. జాఫ్రీ షా సందర్శించారని చెప్పారు. వారికి శివనాగిరెడ్డి చారిత్రక ప్రాధాన్యతను వివరించి చెప్పారు. 40 ఏళ్ల క్రితం ఇక్కడ జరిపిన తవ్వకాల్లో పాల్గొన్న శివనాగిరెడ్డి, నేలకొండపల్లి బౌద్ధారామంలో క్రీ.పూ. 15 శతాబ్దాల మధ్య శాతవాహన, ఇక్ష్వాకు, విష్ణుకుండిన కాలంలో థేరవాద, మహాయాన, వజ్రయాన బౌద్ధానికి సంబంధించిన మహాస్తూపం, విహారాలు, బౌద్ధ శిల్ప కళశాల, ఇంకా రాతి స్తూపం నమూనా, 9 బుద్ధుని శిల్పాలు, అవలోకేశ్వర పంచలోహ విగ్రహం, శాతవాహన, ఇక్ష్వాకు, విష్ణుకుండిన రాజుల నాణాలు దొరికాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వారసత్వ తెలంగాణ శాఖ సిబ్బంది స్టాలిన్ పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయం పాలకమండలి ప్రమాణస్వీకారం





*కూసుమంచి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త) :* కూసుమంచి మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయం శ్రీ గణపేశ్వరాలయం పాలక మండలి ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం శివాలయం ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఖమ్మం డివిజన్ ఇన్‌స్పెక్టర్ ఎం అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి హాజరై ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కమిటీ కృషిచేయాలని కోరారు. ప్రతి పనిలో సమన్వయంతో సమిష్టి నిర్ణయాలు తీసుకుని భక్తులకు ఏ ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసుకుని మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. రానున్న మహాశివరాత్రి వేడుకలను దృష్టిలో పెట్టుకుని కమిటీ పనిచేయాలని, ఆలయ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కాముని శ్రీకాంత్ కమిటీకి సహకరిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ పునర్‌నిర్మాణ కర్త సాధు వీరప్రతాప్‌రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్‌రెడ్డి, పాలక వర్గ సభ్యులు నాగపురి తిరుపతిరావు, కందుల వీరబాబు, చెన్ను రవి, నెల్లూరి జ్యోతి, హలావత్ రెడ్యానాయక్, మకరబోయిన రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఎండీ హాఫీజుద్దీన్, బారి వీరభద్రం, మాజీ సర్పంచ్ చెన్న మోహన్, ఈవో శ్రీకాంత్, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అరవింద స్కూల్ కరస్పాండెంట్ వీరబాబు గుండెపోటుతో మృతి



*నేలకొండపల్లి, డిసెంబర్ 31 (ప్రభాతవార్త):* అరవింద స్కూల్ కరస్పాండెంట్ నెల్లూరి వీరబాబు (54) మంగళవారం స్వగ్రామమైన ముజ్జుగూడెం గ్రామం నందు గుండెపోటుకు గురై మృతి చెందారు. వ్యవసాయ భూమిలో పనులు చేయిస్తుండగా హటాత్తుగా నెల్లూరి వీరబాబు గుండెపోటు రావడంతో కారులో హుటాహుటిన వైద్యం నిమిత్తం ఖమ్మం నగరం లోని ప్రయివేట్ హస్పిటల్‌కు తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. మృతుడు నెల్లూరి వీరబాబుకు భార్య, కుమార్తె ఉన్నారు. మంచి వ్యక్తిగా, సౌమ్యుడుగా నెల్లూరి వీరబాబుకు ప్రజలలో మంచి పేరు ఉంది. నేలకొండపల్లి భక్తరామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడుగా నెల్లూరి వీరబాబు పని చేసారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. రైతుల కోసం అనేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, సర్వీస్ సొసైటీ సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, వల్లంచెట్ల భాస్కరరావు తదితరులు మృతుడు నెల్లూరి వీరబాబుభౌతికదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు నెల్లూరి వీరబాబు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

### నియోజకవర్గ ప్రజలకు కందాళ నూతన సంవత్సర శుభాకాంక్షలు

*కూసుమంచి, (ప్రభాతవార్త) :* పాలేరు నియోజకవర్గ ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మంగళవారం సోషల్‌మీడియా వేదికగా తెలిపారు. దేశ, విదేశాలలో స్థిరపడిన నివసిస్తున్న తెలంగాణబిడ్డలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలు ఆనందంగా, ప్రశాంతంగా, ఎటువంటి వివాదాలకు చోటు లేకుండా జరుపుకోవాలని ఆకాంక్షించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని యువతకు సూచించారు. కొత్త ఆలోచనలు, నూతన ఉత్సాహం, సుస్పష్టమైన లక్ష్యాలను ఎంచుకుని క్రమశిక్షణతో సాగాలని కోరారు. నూతన సంవత్సరం లో రైతాంగా పాడి పంటలతో తులతూగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కందాళ ఉపేందర్‌రెడ్డి అభిలాషించారు.



# మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య







**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు కూర్మావతారంలో స్వామి వారి దర్శనం**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు మొదటిరోజు శ్రీమహావిష్ణువు దశావతారాలల్లోని ప్రథమ అవతారమైన మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చి దీవించారు. మొదటగా అర్చక స్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పుర వీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. రామయ్య తిరిగే రోడ్లన్ని కలాపు చల్లి రంగురంగుల ముగ్గులను వేశారు. భక్తులు బాణాసంచాలు కాల్చి ఘనస్వాగతం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు మత్స్యావతార విశిష్టతను వివరించారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారమని, ఈ అవతారానికి సంబంధించి రెండు గాథలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞాననిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అపహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్దరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు.

**-ఆకటుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను ఆకట్టుకున్నాయి. మంగళవారం ఉదయం 12 గంటల నుంచి 1 గంటల వరకు భద్రాచలంకు చెందిన శ్రీరామభక్త భజన మండలి ఆధ్వర్యంలో టీ.ఉదయలక్ష్మి నామసంకీర్తన చేశారు. 2 గంటల నుంచి 4 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన బీ.లక్ష్మీనారాయన్ భగవతార్ మిథిలాస్టేడియంలో గోదాదేవి కళ్యాణం- హరికథను ఆలపించారు. సాయంత్రం 5 గంటల నుంచి 5.30 గంటల వరకు విజయవాడకు చెందిన దొడ్డా సుధారాణి ఆధ్వర్యంలో భక్తి సంగీతం, 5.30 గంటల నుంచి 6 గంటల వరకు కూచిపూడి నృత్యం, 6గంటల నుంచి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన భాగి నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో భక్తి సంగీతం, 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన వసుధ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 7 గంటల నుంచి 7.30 వరకు హైద్రాబాద్‌కు చెందిన పి.చంద్రబాల ఆధ్వర్యంలో కర్ణాటక సంగీతం, 7.30 గంటల నుంచి 8 గంటల వరకు కొత్తగూడెంకు చెందిన టీ.తనిష్కనాగసాయి ఆధ్వర్యంలో నృత్యం, 8 గంటల నుంచి 8.30 గంటల వరకు కొండపల్లికు చెందిన కొండవీటి శ్రీదేవి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 8.30 నుంచి 9 గంటల వరకు భద్రాచలంకు చెందిన గుమ్మలూరి జయప్రధ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం, 9 గంటల నుంచి 9.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన శ్రీసీతారామమ్ మ్యూజిక్ సర్కిల్, ఉమా శ్రీరామ్ ఆధ్వర్యంలో కర్నాటక సంగీత కార్యక్రమాలకు భక్తులకు ఆకట్టుకున్నాయి.

**-నేడు కూర్మావతారం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి బుధవారం శ్రీమహావిష్ణువు అవతారాలలో రెండవ అవతారమైన కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. "దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పాముని తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో ఏ ఆధా రం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్ధనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకుని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలగుతాయని వేదపండితుల ఉవాచ.

# మత్స్యావతారంలో దర్శనమిచ్చిన పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారు మంగళవారం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. ఈ అవతారానికి సంబంధించి రెండు గాథలు పురాణాలలో ఉన్నాయని, ఒకటి జ్ఞాననిధులైన వేదాలను బ్రహ్మ నుంచి అపహరించి, సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్దరించాడని, రెండవది జలప్రళయం నుంచి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధులను రక్షించాడని, ఈ అవతారాన్ని పూజించుట వలన



కేతుగ్రహ బాధలు తొలగుతాయని వెల్లడించారు. మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని, ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టేజీ వద్ద సింహాసనంపై కూర్చోబెట్టారు. పర్ణశాలకు వచ్చే భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు మత్స్యావతారంలో ఉన్న స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీరామ జననం హరికళ కాలక్షేపం నిర్వహించారు. స్వచ్ఛంద సేవకులచే ఏర్పాటు చేసిన కోలాటం, వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామి వారికి తిరువీధి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, భార్గవాచార్యులు, వేదపండితులు మల్లూరు రవికుమార్‌శర్మ, నలదీగల నర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది శివ, రాము, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా బుధవారం స్వామి వారు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.




# సర్వజ్ఞలో నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త**

ఖమ్మం లోని వి.డి.వోస్ కాలనీలోగల సర్వజ్ఞ పాఠశాలలో నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్దేశకులు ఆర్. వి. నాగేంద్రకుమార్, నీలిమలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడంతూ గడిచిన ప్రతి సంవత్సరం అనేక కొత్త పాఠాలను నేర్పుతుందని, నూతన సంవత్సరంలో విజయశిఖరాలను చేరుకోవాలంటే మంచి ఆలోచనలు, ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, అధ్యయనం ఇంగితజ్ఞానం వంటి సద్గుణాలను అలవరచుకోవాలని అలాగే మన ఉన్నతికి అవరోధాలుగా నిలచే అవలక్షణాలు కోపం, బద్ధకం, నిర్లక్ష్యం వంటి వాటిని గడించిన ఏడాదిలోనే వదిలేయలన్నారు. నూతన సంవత్సరం సర్వమానవాళికి, జీవకోటికి అనంతమైన శుభాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్చేసి, విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 31, ప్రభాతవార్త:**




స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు ఆట, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేశారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ గత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, గత సంవత్సరంలో నేర్చుకోలేని మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని, మీ కలలన్ని నెరవేరాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచారు. హాపీ న్యూ ఇయర్, గుడ్ బై ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.